




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 08 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 17 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడ్ని నేనే.. మాజీ మంత్రి ఈటల రాజేందర్..



➢2వ పేజిలో..

## మోదీ హయాంలో నిరుద్యోగ రేటు
# మూడు రెట్లు పెరిగింది

### కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే





న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 ( (అక్షరంన్యూస్)

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సృష్టించిన నిరుద్యోగ సమస్యే ప్రధాన అంశం అవుతోందని, ఉద్యోగాల కోసం యువత నిరీక్షిస్తోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎంతగానో ఎదురు చూస్తోంటే మనమంతా జనాభా పీడకలను కంటున్నామని ఆయన వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి నిరుద్యోగ రేటు మూడు రెట్లు పెరిగిందని చెప్పారు.

దేశంలో ఐఐటి, ఐఐఎంలు వంటి ప్రముఖ విద్యాసంస్థలను పరిశీలిస్తే 12 ఐఐటీల్లో దాదాపు 30 శాతం మంది విద్యార్థులు రెగ్యులర్ ప్లేస్‌మెంట్‌లు పొందడం లేదని, 21 ఐఐఎంల్లో కేవలం 20 శాతం మాత్రమే సమ్మర్ ప్లేస్‌మెంట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

ఐఐటీలు, ఐఐఎంల్లోనే ఈ పరిస్థితి ఉంటే దేశ వ్యాప్తంగా యువత భవిష్యత్తును బీజేపీ ఎలా నాశనం చేసిందో ఊహించుకోవచ్చని ధ్వజమెత్తారు.

రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ కీ గ్యారంటీ యువకుల హృదయాల్లో, ఆలోచనల్లో దుస్వప్నంగా ప్రతిధ్వనిస్తోందని విమర్శించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ 'పెహ్లీ నౌక్రి పక్కీ' హామీని మేనిఫెస్టోలో పెట్టిందని, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు.

యువకుల్లో 25 ఏళ్ల లోపు వారు ఎవరైనా డిప్లొమా లేదా డిగ్రీ అర్హత పొంది ఉంటే ఉద్యోగం కోసం డిమాండ్ చేసే చట్టపరమైన అర్హత ఉంటుందని, వారికి ఏటా కనీసం రూ. లక్ష అందజేయడమవుతుందని ఖర్గే చెప్పారు. దీనివల్ల పనికి, శిక్షణకు మధ్యనున్న అవాంతరాలు తొలగుతాయని, కెరీర్ అభివృద్ధికి తాజా అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

## 4000 మంది ఎంపీలతో మోదీ తిరిగి ప్రధాని అవుతారు: నితీశ్ కుమార్

### ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్



పాట్నా: 7ఏప్రిల్ (అక్షరంన్యూస్)

బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన ప్రసంగంలో పలుమార్లు తడబడ్డారు. 400కు బదులు 4000 మందికిపైగా ఎంపీల గెలుపుతో మోదీ తిరిగి ప్రధాని అవుతారని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన ప్రసంగంలో పలుమార్లు తడబడ్డారు. 400కు బదులు 4000 మందికిపైగా ఎంపీల గెలుపుతో మోదీ తిరిగి ప్రధాని అవుతారని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆర్జేడీని వీడి మళ్లీ బీజేపీతో కలిసి బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్‌కు చెందిన జేడీ(యూ), ఎన్డీయేతో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నది. ఆదివారం నవాడాలో జరిగిన ఎన్డీయే సభలో ప్రధాని మోదీతో కలిసి నితీశ్ కుమార్ వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కేటాయించిన సమయానికి మించి మాట్లాడారు. 'వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓట్లు ప్రధానికి వేస్తారు. 4000 మందికిపైగా ఎంపీల మద్దతుతో ఆయన తిరిగి ఆ పదవి చేపడతారు' అని అన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

## ఆ పార్టీ కంచుకోటలో
# రసవత్తర పోరు..!

- 'ఓరుగల్లు'పై ప్రధాన పార్టీల దృష్టి
- వలస నేతలకే కాంగ్రెస్, బీజేపీ టికెట్లు
- కాంగ్రెస్ అభ్యర్థిగా కడియం కావ్య, బీజేపీ నుంచి ఆరూరి
- కడియం ఝులక్‌తో అభ్యర్థి వేటలో బీఆర్ఎస్
- ఇప్పటికే ప్రచారంలోకి దిగిన అభ్యర్థులు



హైదరాబాద్,ఏప్రిల్7( (అక్షరంన్యూస్)

గులాబీ పార్టీకి కంచుకోటగా ఉన్న వరంగల్ లోక్‌సభ సీటుపై ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. ఇక్కడ పాగా వేసేందుకు కాంగ్రెస్, బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే కడియం కావ్యను కాంగ్రెస్ బరిలోకి దించగా, బీజేపీ నుంచి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ పోటీ చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు కూడా గులాబీ పార్టీ నుంచి వలస వచ్చిన వారే.

➢ మిగతా 2వ పేజిలో..



## పోలవరం పూర్తి చేయడమే నా చిరకాల కోరిక : చంద్రబాబు

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

ఏపీలో ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష పార్టీ టీడీపీ ప్రచారంలో దూసుకెళ్తుంది. టీడీపీ అధినేత చంద్రబాబు పామర్రులో ప్రజాగళం సభ నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రోడ్ల మీద గుంతలు పూడ్చలేని జగన్.. మూడు రాజధానులు కడతారని ఏవోవో చెప్పి ఏం చేయలేదని అన్నారు. అమరావతి పూర్తయి ఉంటే ప్రభుత్వానికి సమృద్ధిగా ఆదాయం ఉండేదన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

## ఓటింగ్‌శాతం పెంచేందుకు ఈసీ సోషల్ మీడియా క్యాంపెయిన్..!




న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ప్రజాస్వామ్య పండుగ యావత్ దేశం సిద్ధమవుతున్నది. మరో వైపు రాజకీయ పార్టీలో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. అదే సమయంలో ఓటింగ్ శాతాన్ని పెంపుపై దృష్టి సారిస్తున్నది. ఇందుకోసం ఎన్నికల సంఘం సోషల్ మీడియాలో విభిన్నంగా ప్రచారం చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి యువ, పట్టణ ఓటర్లను ప్రోత్సహించేందుకు 'ఆప్ ఏక్ హై' క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టింది. సార్వత్రిక ఎన్నికలు ఏడు విడతల్లో జరుగున్న విషయం తెలిసిందే. తొలి విడత ఈ నెల 19న మొదలుకానుండగా.. చివరి దశ పోలింగ్ జూన్ 1న ఉంటుంది.

➢ మిగతా 2వ పేజిలో..

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

కొత్తూర్, ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్): రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని గణపతి గార్డెన్స్‌లో ఆదివారం కాంగ్రెస్ కొత్తూర్ మున్సిపాలిటీ, కొత్తూర్, నందిగామ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ లోక్‌సభ

➢ మిగతా 2వ పేజిలో..

## మా అధ్యక్షుడిగా మంచు విష్ణు.. ఏకగ్రీవంగా ఎన్నిక



హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

టాలీవుడ్‌లో ప్రతి రెండేళ్లకోసారి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఎన్నికలు జరుగుతాయి. కాగా, 'మా' అధ్యక్షుడిగా మంచు విష్ణు మరోసారి ఎన్నికయ్యారు. 26 మంది సభ్యులు కలిసి ఈసారి ఎన్నికను ఏకగ్రీవంగా ముగించారు.

➢ మిగతా 2వ పేజిలో..



# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

- షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్
- రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు.

➢ మిగతా 2వ పేజిలో..

# ఖమ్మంలో కాంగ్రెస్ సీటుకు నేతల్లో పోటీ

### లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా

➢ 2వ పేజిలో..

## కాంగ్రెస్ ది పూర్తిగా ద్వంద్వ నీతి : కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్7( (అక్షరంన్యూస్)

కాంగ్రెస్‌పై ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి కాంగ్రెస్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీది పూర్తిగా ద్వంద్వ నీతి అని.. విమర్శించారు. కాంగ్రెస్ విడుదల చేసిన జాతీయ మేనిఫెస్టోలో రాజ్యాంగ పరిరక్షణ అనే చాప్టర్‌లోని 13వ పాయింట్ గురించి కేటీఆర్ ప్రస్తావించారు.ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళితే వెంటనే అనర్హత వేటు పడేలా చట్టాన్ని సవరిస్తామని కాంగ్రెస్ చెబుతోంది%ౄా% కానీ తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకు ఎంపీ టికెట్ కేటాయించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మరీ కాంగ్రెస్‌లో చేర్పించుకుంటోందని కేసీఆర్ విమర్శించారు. గెలిచే అంత వరకు ఒక మాట%ౄా% గెలిచాక ఇంకో మాట.. ఇదే కాంగ్రెస్ రీతి.. నీతి అంటూ దుమ్మెత్తిపోశారు. బీజేపకి కాంగ్రెస్‌కి తేడా ఏంటో అని ప్రశ్నించారు.



## మండుతున్న వేసవి..కొండెక్కిన కోడి

### కిలో రూ. 300..

హైదరాబాద్,ఏప్రిల్7( (అక్షరంన్యూస్)

చికెన్ అంటే ఇష్టపడని వారంటూ ఉండరు. రకరకాల రిసెపీలను తయారు చేసుకొని%ౄా%. తినేస్తుంటారు. అయితే గత కొంతకాలంగా చూస్తే ధరలు ఎగబాకుతున్నాయి. రెండు వారాల కిందట వరకు కిలో చికెన్ ధర రూ. 220లోపు ఉండగా ఈ వారం

➢ మిగతా 3వ పేజిలో..

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

➢ మొదటి పేజి తరువాయి

రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేదేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి

శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# ఆ పార్టీ కంచుకోటలో రసవత్తర పోరు..!

➢ మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో కారు పార్టీకి అభ్యర్థి కరువయ్యారు. కడియం కావ్యను తమ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత ఆమె రాజీనామా చేసి కాంగ్రెసలో చేరి ఆ పార్టీ నుంచి పోటీకి దిగుతున్నారు. దీంతో గులాబీ పార్టీ ఈ స్థానాన్ని సవాల్‌గా తీసుకుంది. బలమైన అభ్యర్థిని బరిలో దించేందుకు కసరత్తు చేస్తోంది. మరోవైపు బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు నిత్యం ప్రజల్లోకి వెళ్తూ ప్రచారంలో మునిగిపోయారు.

## వరంగల్.. గులాబీ కంచుకోట

2009లో పునర్వీభజనలో భాగంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో వరంగల్ పార్లమెంట్ ఏర్పడింది. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి, పరకాల, వర్ధన్నపేట, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాలతో ఈ స్థానం ఎస్సీ రిజర్వుడుగా ఏర్పడింది. 2009లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సిరిసిల్ల రాజయ్య విజయం సాధించారు. ఆ తర్వాత 2014లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కడియం శ్రీహరి విజయం సాధించారు. 2015లో శ్రీహరి ఎంపీ స్థానానికి రాజీనామా చేసి, ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే 2016లో జరిగిన ఉప ఎన్నికల్లో వరంగల్ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ విజయం సాధించారు.

2019 ఎన్నికల్లోనూ దయాకర్ కారు గుర్తుపై మరోసారి విజయం సాధించారు. 2009 నుంచి 2019 వరకు నాలుగుసార్లు ఎన్నికలు జరుగుతే మూడు పర్యాయాలు కారు పార్టీ విజయం సాధించింది. వరంగల్‌లో తెలంగాణ ఉద్యమం బలంగా ఉండటం ఆ పార్టీకి కలిసి వచ్చింది. బీఆర్‌ఎసకు కంచుకోటగా ఉన్న వరంగల్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సునామి సృష్టించింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆరు చోట్ల కాంగ్రెస్ విజయం సాధించింది. బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం ఇటీవల కాంగ్రెసలో చేరడంతో పాటు ఆయన కుమార్తెకే టికెట్ కేటాయించడంతో గులాబీ కోటకు బీటలు వారుతున్నాయనే టాక్ వినిపిస్తోంది.

## బలమైన నేత కావడంతోనే..

వరంగల్ ఎంపీ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకునే ందుకు కాంగ్రెస్, బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను పార్టీలో చేర్చుకుని బీజేపీ ఆయనకు టికెట్ ఇచ్చింది. అంగ బలంతో పాటు ఆర్థికంగా బలమైన నేత కావడంతో బీజేపీ ఆరూరిని ఆకర్షించింది. దీనికి తోడు వరంగల్ పార్లమెంట్ పరిధిలో బలమైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం.. తమకు కలిసి వస్తుందనే ఆశతో కమలనాథులు ఉన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకాధ్యక్షులు మంద కృష్ణమాదిగ సొంత జిల్లా కావడంతో ఆయన కూడా బీజేపీ గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే బీజేపీ అభ్యర్థిగా ఖరారైన రమేశ్ బీజేపీ కీలక నేతలను మర్యాదపూర్వకంగా కలవడంతో పాటు నియోజకవర్గా స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో మిగతా పార్టీలకంటే ఆయన ఒక్క అడుగు ముందుగానే ఉనన్నారు.

## 42 మందికి పైగా దరఖాస్తు

అలాగే కాంగ్రెస్ కూడా తమ అభ్యర్థిగా స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కావ్యను బరిలో దించింది. ఈ టికెట్ కోసం 42 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ నేతలు దొమ్మాటి సాంబయ్య, శనిగపురం ఇందిరాలో ఒకరికి టికెట్ ఖారారవుతుందని అంతా భావించారు.అనుహ్యంగా బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఖరారై, ప్రచారం చేసుకుంటున్న కడియం కావ్యను పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు ఇప్పటికే కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నాలు చేసి నిరాశకు గురైనా ఆశావహులను కలిసి తనకు సహకారం అందించాలని కావ్య కోరుతున్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఈ పార్లమెంట్ స్థానం ఇన్‌చార్జిగా నియమించి, అసంతృప్తులను బుజ్జగించే పని అప్పగించారు. ఈనెల 6న తుక్కుగూడలో జరిగే బహిరంగ సభ అనంతరం ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కాంగ్రెస్ నేతలు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

## అభ్యర్థి ఎంపికపై మల్లగుల్లాలు

ఇప్పటికే బీఆర్‌ఎస్ పార్టీలోని కీలకమైన నేతలు కాంగ్రెస్, బీజేపీల్లోకి వెళ్లారు. ఇక్కడి నుంచి బలమైన అభ్యర్థిని బరిలో దించాలనే ఆలోచనలో అధిష్ఠానం ఉంది. అయితే నాయకులు పోయినంత మాత్రనా కేడర్ వెళ్లదని గులాబీ నేతలు నమ్ముతున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి ఎపిసోడ్‌ను ఎన్నికల అస్త్రంగా మల్చుకుని ఓట్ల వేటలో దిగాలనే ఆలోచనలో గులాబీ నేతలు ఉన్నారు. 1వ తేదీన వరంగల్ పర్యటనకు వచ్చిన హరీశ్‌రావు ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో అభ్యర్థి ఎంపికపై చర్చించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, వరంగల్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పేరును కొంతమంది నేతలు హరీశ్‌రావు దృష్టికెళ్లారు. అయితే జనగామ ఎమ్మెల్యేతో పాటు మరికొందరు నేతలు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పోటీలో దించేతే టఫ్ ఫైట్ ఉంటుందని సూచించారు. వీరితో పాటు తెలంగాణ ఉద్యమకారులైన జోరుక రమేశ్, బోడా డిన్నా, సిరిమిల్ల సదానందం, నిరంజన్ తదితరులు కూడా టికెట్ ఆశిస్తున్నారని హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఉద్యమకారులకు భవిష్యత్తు మంచి అవకాశాలు కల్పిస్తామని, ఈసారి వరంగల్ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుంటున్నామన్నారు. అంగ బలంతో పాటు ఆర్థికంగా బలమైన నేతను బరిలో దించాలని అధిష్ఠానం ఆలోచనగా హరీశ్‌రావు చెప్పినట్లు సమాచారం.

## కేసీఆర్ స్పెషల్ ఫోకస్

మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ సైతం వరంగల్‌పై ఫోకస్ చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. టికెట్ విషయంపై చర్చించినట్లుగా తెలిసింది. అయితే స్థానికేతరులైన మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్‌లు కూడా వరంగల్ టికెట్ అడుగుతున్నట్లుగా సమాచారం. అయితే వరంగల్ స్థానం నుంచి పోటీ చేసిన స్థానికేతరులు ఇప్పటి వరకు ఎవరు గెలువలేదని, స్థానికులకే టికెట్ ఇవ్వాలని వరంగల్ జిల్లా ప్రతినిధులు కేసీఆర్‌ను కోరినట్లుగా సమాచారం. దీంతో ఒకటి రెండు రోజుల్లో వరంగల్ అభ్యర్థిని ఖరారు చేస్తామని కేసీఆర్ నేతలకు హామీ ఇచ్చినట్లుగా తెలిసింది. పెద్ది స్వప్న లేదంటే తాటికొండ రాజయ్యల ల్లో ఒకరికి టికెట్ పక్కా అనే చర్చ గులాబీ పార్టీ నేతల నుంచి వినిపిస్తోంది. అయితే తెలంగాణ ఉద్యమకారు లల్లో బోడా డిన్నా టికెట్ కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మాదిగ సామాజిక వర్గం నేతకే టికెట్ ఇవ్వాలని పార్టీ భావిస్తే రాజయ్య కాదంటే డిన్నా పేరు ను పరిశీలించే అవకాశం ఉంది. మొత్తానికి కాంగ్రెస్, బీజేపీలకు దీటుగా అభ్యర్థిని బరిలో దించాలనే ఆలోచ నలో బీఆర్‌ఎస్ ఉంది. దీంతో ఓరుగల్లు పోరు రసవత్తరంగా మారుతుంది.

# ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడ్ని నేనే.. మాజీ మంత్రి ఈటల రాజేందర్..

హైదరాబాద్,ఏప్రిల్7((అక్షరంన్యూస్)

"నాది.. నా కుటుంబ సభ్యులది.. చివరకు నా డ్రైవర్, వంటమనిషి సహా నా ఇంట్లో ప్రతి ఒక్కరి ఫోన్లు ట్యాప్ చేశారు" అని మాజీ మంత్రి ఈటల రాజేందర్? సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ తొలి బాధితుడ్ని తానేనని చెప్పుకొచ్చారు. మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటల ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ ఎవరినీ నమ్మేవారు కాదు..

నాడు కేసీఆర్ కేబినెట్ లోని 17 మంది మంత్రులు ఉంటే.. అందరిపై నిఘా ఉండేదని, సొంత మంత్రులనే నాటి సీఎం నమ్మలేదని



పేర్కొన్నారు. కేవలం ముఖ్య నాయకులే కాదు, వారి భార్య, లేదా భర్త.. ఫోన్లు కూడా వినేవారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల కొందరి కాపురాలు కూలిపోయాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది చాలా బాధాకరం అని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో గెలిచిన ఎమ్మెల్యేలను కాదని.. ఆ పార్టీలో ఉన్న ఓడిపోయిన ఎమ్మెల్యేలతోనే అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు జరిపించేవారని చెప్పారు. కనీసం ప్రోటోకాల్ పాటించేవారు కాదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అలాగే చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఓడించిన పట్నం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఇప్పుడు కాంగ్రెస్ లో చేర్చుకున్నారని, వారినే రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి బరిలో దింపారని విమర్శించారు ఈటల.

# 4000 మంది ఎంపీలతో మోదీ తిరిగి ప్రధాని అవుతారు: నితీశ్ కుమార్

➢ మొదటి పేజి తరువాయి

అలాగే తమ ప్రభుత్వం శ్మశానాల చుట్టు ఫెన్సింగ్ వేస్తున్నదని చెప్పారు.కాగా, ప్రసంగం తర్వాత నితీశ్ కుమార్ ప్రధాని మోదీ వద్దకు వెళ్లి ఆయన పాదాలు తాకారు. దీంతో ఆయనలో జోష్ నింపేందుకు మోదీ ప్రయ త్నించారు. 'మీరు ఇంత మంచి ప్రసంగం ఇచ్చారు. నేను మాట్లాడటానికి ఏమీ మిగిలి లేదు' అని అన్నారు.మరోవైపు నితీశ్ కుమార్ ప్రసంగం ముగింపు కోసం వేదికపై ఉన్న నేతలు అసహనంతో ఎదురు చూశారు. జేడీయూ సీనియర్ నేత కూడా తన వాచీ చూసుకున్నారు. నితీశ్ కుమార్ ప్రసంగానికి సంబంధించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఓటింగ్‌శాతం పెంచేందుకు ఈసీ సోషల్ మీడియా క్యాంపెయిన్..!

➢ మొదటి పేజి తరువాయి

ఎన్నికల ఫలితాలను జూన్ 4న ప్రకటించనున్నది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం యువ ఓటర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నది. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రావాలని పిలుపునిచ్చింది. 'ఆప్ ఏక్ హై' క్యాంపెయిన్‌లో భాగంగా ఓటింగ్ యంత్రాంగంతో సహా ఎన్నికల ప్రక్రియ ప్రాధాన్యాన్ని వివరించే ప్రయత్నం చేసింది.అదే సమయంలో సామాజిక మాధ్యామాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకుండా నిరోధించేందుకు ఎన్నికల సంఘం 'వెరిఫై బిఫోర్ యు యాంప్లిఫై' కార్యక్రమానికి సైతం శ్రీకారం చుట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడమే ఈ ప్రచారం లక్ష్యమని చీఫ్ సెలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సమాచారాన్ని పంచుకునే ముందు ఖచ్చితత్వం, ప్రామాణికతను ధ్రువీకరించేందుకు ఓటర్లను శక్తివంతం చేయడం.. తద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తిని తగ్గించడం.. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడడం తమ లక్ష్యమని ఎన్నికల సంఘం పేర్కొంది.

# మా అధ్యక్షుడిగా మంచు విష్ణు.. ఏకగ్రీవంగా ఎన్నిక

➢ మొదటి పేజి తరువాయి

మా అధ్యక్షుడిగా మరోసారి మంచు విష్ణుకు పదవి ఇచ్చారు. 'మా' అసోసిషన్ నూతన భవనం నిర్మించే వరకు తానే అధ్యక్షుడిగా ఉంటాను అంటూ మంచు విష్ణు తీర్మానం చేశారు. అలాగే రఘు బాబు జెనరల్ సెక్రెటరీగా, కరాటే కళ్యాణి జాయింట్ సెక్రటరీగా, శివ బాలాజీ ట్రెజరర్‌గా, మధుమిత, శైలజ, జై వాణి ఈసీ మెంబెర్స్ గా ఎన్నికయ్యారు. ఇక ఈ రెండేళ్లలో విష్ణు పనితీరు పై లైఫ్ మెంబెర్స్ ప్రశంసలు కురిపించారు

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

➢ మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెసలో చేరగా వారికి వంశీచంద్‌రెడ్డి, శంకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాసుందర్‌రెడ్డి, కొత్తూర్, నందిగామ మండలాల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహా, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమారస్వామిగౌడ్, నాయకులు శివశంకర్‌గౌడ్, తులసీరాంనాయక్, గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పూర్తి చేయడమే నా చిరకాల కోరిక : చంద్రబాబు

➢ మొదటి పేజి తరువాయి

వైసీపీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. దాంతో.. ఉద్యోగాలు లేక యువత ఇతర ప్రాంతాలకు వలస పోవాల్సిన పరిస్థితులు వచ్చాయని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతోషంగా లేరని అన్నారు. సీఎం జగన్ ప్రభుత్వంలో ఎవరికైనా ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించారా? డీఎస్సీ వేశారా? అని నిలదీశారు.ఏటా 4 లక్షల ఉద్యోగాల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనది అన్నారు. వర్క్ ఫ్రమ్ హోం కూడా తీసుకొస్తామని అన్నారు. జాబు కావాలంటే బాబు రావాలని.. బాబు పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చంద్రబాబు అన్నారు. అలాగే.. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే తన చిరకాల కోరిక అన్నారు. సీఎం తనకేబినెట్‌లోకి బూతులు మాట్లాడే వారినే తీసుకున్నారనీ చంద్రబాబు అన్నారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ సీటుకు నేతల్లో పోటీ

## లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా

ఖమ్మం,ఏప్రిల్7(అక్షరంన్యూస్)

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్దంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.

# ఆరోగ్యశ్రీ బిల్లులకు మోక్షమేదీ?

- ఏడు నెలలుగా చెల్లింపులు నిలిపివేసిన ప్రభుత్వం
- ఒక్కో ఆస్పత్రికి కనీసం రూ.25 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు బకాయిలు
- జిల్లాలో 55 ఆస్పత్రులకు రూ.70 కోట్ల మేర పెండింగ్
- వైద్య సేవల నిలిపివేతకు యాజమాన్యాల హెచ్చరిక
- నామమాత్రంగా నిధులు విడుదల చేసిన సర్కారు
- ఆందోళనలో ఆస్పత్రుల యాజమాన్యాలు
- నిరుపేద రోగులకు తప్పని ఇక్కట్లు





విశాఖపట్నం, ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ఆరోగ్యశ్రీలో పేదలకు ఉచిత వైద్యం అందించిన నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించడంలో జగన్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోంది. ఏడు నెలలుగా పెండింగ్‌లో పెట్టడంతో జిల్లాలో సుమారు రూ.70 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. దీంతో వైద్య సేవలు నిలిపివేస్తామని ఆస్పత్రుల యాజమాన్యాలు హెచ్చరించగా నామమాత్రంగా చెల్లించి చేతులు దులుపుకోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చే రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలు అందించేందుకు నిరాకరిస్తున్నాయి.

జిల్లాలో 55 ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేస్తుండగా వాటికి సుమారు ఏడు నెలలుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలేదు. దీంతో సుమారు రూ.70 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. ఒక్కో ఆస్పత్రికి కనిష్టంగా రూ.25 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని ఆస్పత్రుల యాజమాన్యాలు చెబుతున్నాయి. చివరిగా గత ఏడాది జూలైలో ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. ఆ తరువాత పెండింగ్‌లో పెట్టడంతో యాజమాన్యాలపై భారం పడుతోంది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యాజమాన్యాలు ఈ ఏడాది జవనరిలో సమ్మె నోటీసులను ఇచ్చాయి. బకాయిలు చెల్లించకుంటే వైద్యసేవలు నిలిపివేస్తామని హెచ్చరించాయి. ఎన్నికల ముందు వైద్య సేవలు నిలిపేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని భావించిన ప్రభుత్వం రూ.100 కోట్లను విడుదల చేసింది. దీంతో వైద్య సేవలను కొనసాగించిన ఆస్పత్రుల యాజమాన్యాలు.. గత నెలలో మరోసారి సమ్మె నోటీసు ఇచ్చాయి. మళ్లీ కొంతమొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. రెండు దఫాల్లో విడుదల చేసిన నిధులతో ఒక నెలకు సంబంధించిన బకాయిలు మాత్రమే క్లియర్ అయ్యాయని ఆస్పత్రుల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. అంటే గత ఏడాది ఆగస్టు వరకు మాత్రమే ప్రభుత్వం బిల్లులను చెల్లించిందని, మరో ఏడు నెలల బిల్లులు చెల్లించాల్సి ఉందని చెబుతున్నాయి. దీనిపై ప్రభుత్వ పెద్దలను కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని, వైద్య సేవలు నిలిపివేస్తే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే ఉద్దేశంతోనే కొనసాగిస్తున్నామంటున్నాయి.

### రోగులకు తప్పని ఇబ్బందులు

నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం బిల్లులను పెండింగ్‌లో పెట్టడంతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక చోట్ల వైద్యసేవలు అందించేందుకు ఆస్పత్రులు ముందుకు రావడంలేదు. అనారోగ్యంతో వస్తే ఆ సమస్య ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో లేదని చెప్పేస్తున్నారు. దీంతో రోగులు ఆస్పత్రుల చుట్టూ తిరగలేక, అప్పు చేసి అదే వైద్యసేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఆస్పత్రులు అయితే కొత్తగా చేరే రోగులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించదని తేల్చేస్తున్నారు. ఇది మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తోంది.

### యాజమాన్యాలపై భారం

నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందే రోగుల్లో సుమారు 80 నుంచి 90 శాతం మంది ఆరోగ్యశ్రీ పథకానికి చెందిన రోగులే ఉంటున్నారు. మిగిలిన వారంతా పేమెంట్, ఇతర స్కీమ్స్‌లో వైద్యసేవలు పొందుతుంటారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తే సిబ్బందికి వేతనాల చెల్లింపు, ఆస్పత్రుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు రావని, పెండింగ్‌లో పెట్టేయడంతో అప్పులు చేయాల్సి వస్తోందని యాజమాన్య ప్రతినిధులు వాపోతున్నారు. ఇప్పటికైనా సకాలంలో బిల్లులు చెల్లిస్తే మెరుగైన వైద్యసేవలు అందుతాయని పలువురు రోగులు పేర్కొంటున్నారు.

## మండుతున్న వేసవి..కొండెక్కిన కోడి

➢ మొదటి పేజీ తరువాయి

అమాంతం పెరిగేసింది. అంతా ఇంతా కాదు%ొా% ఏకంగా రూ. 300కి వచ్చి చేరింది. షాపులకు వెళ్తున్న కొనుగోలుదారులు%ొా% ధరలను చూసి షాక్ అవుతున్నారు.

మండుతున్న వేసవిలో కోడి కూర ధరలు కూడా కొండెక్కాయి. ప్రస్తుతం రూ. 300 వరకు చేరాయి. రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

### కిలో రూ. 300..

ఇవాళ తెలంగాణలో ధరలు చూస్తే%ొా%. స్కిల్ లెస్ కేజీ చికెన్ ధర రూ. 300గా ఉంది. సరిగ్గా రెండు వారాల క్రితం చూస్తే%ొా% కేజీ చికెన్ స్కిన్ లెస్ ధర రూ.200 నుంచి రూ.220 వరకు పలికింది. అలాగే స్కిన్ తో చికెన్ కిలో రూ.180 నుంచి రూ.200 మధ్య అమ్మకాలు జరిపారు. అయితే ఈ మధ్య కాలంలో క్రమంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ధర రూ. 300కి చేరటంతో మాంస ప్రియులు షాక్ అవుతున్నారు. స్కిన్ తో అయితే%ొా%.రూ. 270 నుంచి 280 మధ్య అమ్ముతున్నారు. పెరిగిన చికెన్ ధరలు చూసి చికెన్ ప్రియులు నోరెళ్లబెడుతున్నారు.

### కారణాలు ఇవే..

ప్రస్తుతం చికెన్ ధరలు పెరగటానికి గల కారణాలు చూస్తే%ొా% తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంది. మార్చి, ఏప్రిల్ మాసంలోనే%ొా% గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఎండ వేడిమితో ఫ్రౌల్టీలలోని కోళ్లు చనిపోతున్నాయి. దీంతో ఉత్పత్తి తగ్గటంతో మార్కెట్ లో ఒక్కసారిగా డిమాండ్ పెరుగుతూ వచ్చేసింది. రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారుల చెబుతున్నారు.

## గట్టుప్పల్ నంది విగ్రహాన్ని కాపాడుకోవాలి

**పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్ర శివారులో ఉన్న కందూరు చోళుల కాలపు నంది విగ్రహాన్ని కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్ర శివారులో ఉన్న కందూరు చోళుల కాలపు నంది విగ్రహాన్ని కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పేర్కొన్నారు.ఆయన ఆదివారం నంది విగ్రహంతోపాటు అకడే ఉన్న శిథిల శివాలయాన్ని పరిశీలించారు. పునాదుల వరకు ఉన్న శిథిల శివాలయం, భిన్నమైన నంది విగ్రహం 12వ శతాబ్దం లో ఈ ప్రాంతాన్ని పాలించిన కందూరు చోళుల కాలం నాటివని తెలిపారు. ఈ నంది విగ్రహాన్ని గ్రామంలోని మారండేశ్వరాలయానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బై ఎలక్షన్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదితను ప్రకటించారు. కాసేపటి క్రితం బీఆర్ఎస్ అధినేత కంటోన్మెంట్ ఉప ఎన్నిక, అభ్యర్థి ఎవరన్న దానిపై చర్చలు కొనసాగాయి.తాజాగా.. దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత చెల్లి నివేదితను ఖరారు చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ముఖ్య నేతల సమావేశంలో బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది

## కావాలనే 'ఫ్యామిలీ స్టార్'పై నెగిటివ్ రివ్యూలు.. పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ సినిమా మీద సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. సినిమా రిలీజ్ కి ముందే కొన్ని యూట్యూబ్ చానెళ్లు సినిమాపై నెగెటివ్ ప్రచారం చేశాయి. అయితే ఇలా నెగెటివ్ ప్రచారం చేసే వారి పని పట్టేందుకు విజయ్ టీం ముందుకు కదిలింది. నిర్మాణ సంస్థ ఇచ్చిన సోషల్ మీడియా స్క్రీన్ షాట్స్, సోషల్ మీడియా గ్రూప్స్, అక్కౌంట్స్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా విజయ్ దేవరకొండ పర్సనల్ మేనేజర్ అనురాగ్ పర్వతనేని, విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నిషాంత్ కుమార్ కలిసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కావాలనే కొందరు ఫ్యామిలీ స్టార్ సినిమా మీద చేస్తున్న దుష్ప్రచారం వల్ల సినిమా చూడాలనుకునే ప్రేక్షకులను మిస్ లీడ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సినిమా వసూళ్లపై ప్రభావం పడుతోందని కంప్లైంట్‌లో పేర్కొన్నారు. వీరి దగ్గర నుంచి కంప్లైంట్, ప్రాథమిక ఆధారాలు తీసుకున్న పోలీసులు కేసు విచారించి నిందితులను పట్టుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు.

## దిగొచ్చిన వెండి.. పసిడి పైపైకి..



హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

వెండి ధరలు మాత్రం స్వల్పంగా దిగొచ్చినా%ొా%పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇవా తులం బంగారం పై ఏకంగా 1200 లకు పైగా పెరిగింది. అదేవిధంగా కిలో వెండి పై 100 రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 65,350 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.71,290 గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ. 84,900 ఉంది.

## మొదటి జీస్ విజన్ సెంటర్‌ను ప్రారంభించిన జీస్ గ్రూప్

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: దాదాపు 178 సంవత్సరాలుగా ఆప్టిక్స్ మరియు ఆప్టోఎలక్ట్రానిక్స్ సైన్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామిగా ఉన్న జీస్, స్పెక్స్‌బంకర్‌తో కలిసి హైదరాబాద్‌లో తమ మొదటి జీస్ విజన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. దాదాపు 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నడిబొడ్డున ఉన్న ఈ ప్రతిష్టాత్మక సెంటర్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అత్యాధునిక కంటి సంరక్షణ పరిష్కారాలను అందించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ సందర్భంగా స్పెక్స్‌బంకర్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ%ొా% దాదాపు 2 సంవత్సరాల క్రితం బెంగుళూరులో తాము విజయవంతంగా జీస్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ఆ స్పందన అందించిన ఉత్సాహం తో హైదరాబాద్‌లో మొదటి జీస్ విజన్ సెంటర్‌ను పరిచయం చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ వ్యూహాత్మక విస్తరణ, వృద్ధికి సంబంధించి తమ లక్ష్యంతో సంపూర్ణంగా సమలేఖనం



చేయబడిందన్నారు. కార్ల్ జీస్ ఇండియా (బెంగళూరు) ప్రైవేట్ లిమిటెడ్, ఇండియా అండ్ నైబరింగ్ మార్కెట్స్ బిజినెస్ హెడ్ రోహన్ పౌల్ మాట్లాడుతూ%ొా% భారతదేశమంతటా ప్రపంచ స్థాయి కంటి సంరక్షణ పరిష్కారాలను అందించడంలో తమ నిబద్ధతను మరింతగా పెంచుతూ, హైదరాబాద్‌లో మొదటి జీస్ విజన్ సెంటర్‌ను ప్రారంభించడం కోసం స్పెక్స్‌బంకర్‌తో భాగస్వామ్యం చేసుకోవటానికి తాము సంతోషిస్తున్నామన్నారు. దాదాపు 2 సంవత్సరాల క్రితం బెంగుళూరులో ప్రారంభించిన సెంటర్ ద్వారా స్పెక్స్‌బంకర్‌తో తమ భాగస్వామ్య విజయాన్ని ఇప్పటికే ప్రదర్శించామన్నారు. అక్కడ తాము వినియోగదారుల నుండి అద్భుతమైన స్పందన, సానుకూల అభిప్రాయాన్ని అందుకున్నామన్నారు.

## అదే జరిగితే రాహుల్ వెనక్కి తగ్గడం మంచిది...

**పీకే సలహా**

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సలహా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఫలితాలు ఆశించని విధంగా ఫలితాలు రాకపోతే వెనక్కి తగ్గే విషయాన్ని రాహుల్ గాంధీ పరిశీలించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఫలితాలు ఆశించని విధంగా ఫలితాలు రాకపోతే వెనక్కి తగ్గే (%హ్‌వజూ ఝుఎఎ%) విషయాన్ని రాహుల్ గాంధీ పరిశీలించాలని సూచించారు. ఆచరణాత్మక ప్రయోజనాల కోసం రాహుల్ కాంగ్రెస్ పార్టీని నడుపుతున్నారని, గత పదేళ్లలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి మేలు జరగనప్పటికీ ఆయన పక్కకు తప్పుకోవడం కానీ, పార్టీని నడిపించే అవకాశం మరొకరికి ఇవ్వడం కానీ చేయడం లేదన్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమనేది తన అభిప్రాయమని స్పష్టం చేశారు.

### ఛానల్ ఫాలో అవ్వండి

"ఎలాంటి విజయం లేకుండా పదేళ్లుగా పనిచేస్తున్న మీరు (రాహుల్) విరామం తీసుకుంటే నష్టం లేదు. వేరొకరికి ఐదేళ్లు ఛాన్స్ ఇవ్వండి. మీ అమ్మగారు (సోనియాగాంధీ) అదే చేశారు" అని కిషోర్ అన్నారు. రాజీవ్ గాంధీ హత్యానంతరం సోనియాగాంధీ రాజకీయాలకు దూరంగా ఉండి 1991లో పీవీ నరసింహారావుకు పార్టీ బాధ్యతలు అప్పగించిన విషయాన్ని ప్రశాంత్ కిషోర్ గుర్తుచేశారు.

### బీజేపీని ఓడిస్తాం.. గెలుపు మాదే

### తనకే అన్నీ తెలుసునని అనుకుంటారు...

రాహుల్ గాంధీ తనకు అన్నీ తెలుసునని అనుకుంటారని, అయితే ఇతరుల సాయం అవసరమని ఆయన గ్రహించకపోతే ఎవరూ వచ్చి సహాయం చేయలేరని ప్రశాంత్ కిషోర్ అన్నారు. తాను అనుకున్నది ఇతరులు అమలు చేయాలని ఆయన కోరుకుంటే అది సాధ్యమయ్యే పనికాదని వ్యాఖ్యానించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమి పదవి నుంచి తప్పుకున్న రాహుల్ గాంధీ ఇతరులకు అవకాశం ఇస్తారనే సందేశం ఇచ్చినప్పటికీ ఆ పని చేయలేదన్నారు. ఫలానా వారి అనుమతి లేకుండా పార్టీలో కానీ, కనీసం ఒక సీటు విషయంలో కానీ, భాగస్వామ్య పార్టీలతో సీట్ల షేరింగ్ విషయంలో కానీ సొంతగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని కాంగ్రెస్ నేతలే ప్రైవేటుగా చెబుతుంటారని ప్రశాంత్ కిషోర్ అన్నారు.

## ఈ హీరోయిన్ కు చెప్పులు పిచ్చి

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

షూస్, చెప్పుల సేకరణలో అరుదైన రికార్డ్ నెలకొల్పింది గ్లామరస్ హీరోయిన్ నుస్రత్ భారూచా. ప్యార్ కా పంచ్‌నామా సహా పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన బాలీవుడ్ నటి నుస్రత్ బరుచ్చా అభిమానులందరికీ తన షూ సేకరణ వివరాలను షేర్ చేసింది.తన ఇంట్లో శుభ్రపరిచే సమయంలో తన గదిలో నేలపై ఉంచిన పాదరక్షలపై తనకున్న విపరీతమైన ప్రేమను వెల్లడించింది. నుస్రత్ భరుచ్చా తన ఇన్‌స్టాగ్రామ్ లో తన బూట్ల ఫోటోని షేర్ చేసింది .

ప్రస్తుతం నుస్రత్ భారూచా షూఫ్యాక్టరీపై నెటిజనుల్లో చెణుకులు పడుతున్నాయ్. 2023లో నుస్రత్ నాలుగు సినిమాల్లో నటించింది. అక్షయ్ సరసన సెల్ఫీ చిత్రంలో నటించిన నుస్రత్, బ్లాక్ బస్టర్ తూ జూతి మై మరక్కర్ లో కామియోలో కనిపించింది. ఛత్రపతి చిత్రంలో సప్నాగా నటించింది. అకేలి అనే చిత్రంలోను నుస్రత్ నటించింది. చిచోర్ చిత్రంలో నటించిన నుస్రత్ ఇప్పుడు సీక్వెల్ చిచోర్ 2లోను నటిస్తోంది.



# త్వరత్వరగా చిత్రాల పూర్తి






## కొత్త సినిమాలకు హీరోల సంతకాలు

హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

కొత్త సినిమా ప్రయాణం మొదలు పెట్టేందుకు పలువురు కథానాయకులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఎప్పట్నుంచో చేస్తున్న సినిమాల్ని దాదాపు ముగింపు దశకు చేర్చేశారు. వీళ్లంతా ఇక నుంచి పూర్తయిన ఆయా సినిమాల ప్రచార హంగామాతోనూ... మరోవైపు కొత్త సినిమాల ప్రయాణంతోనూ బిజీగా గడపనున్నారు. కథానాయకులు ఏకకాలంలో రెండు మూడు సినిమాలకి పచ్చజెండా ఊపుతున్నారు. ఒక సినిమా పూర్తవ్వగానే మరో సినిమా కోసం రంగంలోకి దిగుతున్నారు. ప్రభాస్, పవన్‌కల్యాణ్ తదితర కథానాయకులైతే ఏకకాలంలో రెండు మూడు సినిమాల్ని సెట్స్‌పైకి తీసుకెళుతున్నారు. పాన్ ఇండియా సినిమా ట్రెండ్ మొదలయ్యాక ఒకొక్క సినిమా కోసం కథానాయకులు సుదీర్ఘంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇదివరకు ఏడాదికి ఒకట్రెండు సినిమాలతో సందడి చేసిన కథానాయకులు... ఇప్పుడు ఒక్కో సినిమా కోసం రెండు మూడేళ్లు కేటాయించాల్సి వస్తోంది. విడుదల తేదీలు పదే పదే మారిపోతుంటాయి. చిత్రీకరణల్లోనూ, నిర్మాణానంతర పనుల్లోనూ జరుగుతున్న జాప్యమే అందుకు కారణం. అభిమానులేమో తమ కథానాయకుడి సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు.

సామాజిక మాధ్యమాల ద్వారా కథానాయకుల్ని, దర్శకనిర్మాతల్ని తొందర పెడుతుంటారు. అయితే ఈమధ్య చిత్రసీమలో పరిణామాల్ని గమనిస్తే... పాన్ ఇండియా సినిమాల్లోనూ వేగం కనిపిస్తోంది. వడి వడిగా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. ప్రభాస్ 'కల్కి 2898 ఎ.డి', రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్', ఎన్టీఆర్ 'దేవర', అల్లు అర్జున్ 'పుష్ప 2', రామ్ 'డబుల్ ఇస్మార్ట్'... ఇలా చాలా సినిమాల ప్రయాణం చివరి దశకు చేరుకుంది. ఇవి ఎప్పట్నుంచో చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఈ సినిమాలన్నీ పూర్తయితే, ఈ కథానాయకులంతా కూడా మరో దఫా కొత్త సినిమాలకి సంబంధించిన కొత్త కబుర్లతో అభిమానుల్లో జోష్ పెంచనున్నారు. 'కల్కి 2898 ఎ.డి'ని దాదాపుగా పూర్తి చేసిన ప్రభాస్, త్వరలోనే 'ది రాజాసాబ్', 'సలార్ 2' సినిమాలపై దృష్టి పెట్టనున్నారు.

పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెప్టెంబరు 27న విడుదల ఖాయమని ఇటీవలే నిర్మాత ప్రకటించారు. మరోవైపు పవన్‌కల్యాణ్ చేతిలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఉంది. చాలా రోజులుగా ఒకే సినిమాతో సెట్స్‌పై ఉన్న రామ్‌చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్‌ల కోసం కొత్త కథలు, పాత్రలు ఎదురు చూస్తున్నాయి. రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' తర్వాత బుచ్చిబాబు సానా దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సినిమాని లాంఛనంగా ప్రారంభించారు.

వచ్చే నెల నుంచే ఆ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో సినిమాని పట్టాలెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ 'దేవర' ఈ నెలలోనే టాకీ భాగం చిత్రీకరణని పూర్తి చేసుకోనుంది. మరోవైపు ఆయన ఈ నెల నుంచే బాలీవుడ్ చిత్రం 'వార్ 2' కోసం రంగంలోకి దిగుతున్నారు. అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రీకరణని మే నెలాఖరులోపు పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 15 అంటూ మరోసారి విడుదల తేదీని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది. 'పుష్ప2' ముగింపు దశకు చేరుకోవడంతో, ఆయన తదుపరి చేయనున్న సినిమా గురించి చర్చ ఊపందుకుంది. బన్నీ తదుపరి చిత్రం దాదాపు అట్లీ దర్శకత్వంలోనే రూపొందనుంది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఆ తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా కూడా చేయనున్నారు. మరో అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు ఇప్పటికే రాజమౌళి దర్శకత్వంలో రూపొందనున్న కొత్త సినిమా కోసం రంగంలోకి దిగారు. ఈ నెలలోనే ఆ సినిమాకి సంబంధించిన కొత్త సంగతులు వినిపించే అవకాశాలున్నాయి. ఇందులో ఓ కొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారని, అందుకోసం సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. రామ్, నాగచైతన్య తదితర యువ కథానాయకులు కూడా సెట్స్‌పై ఉన్న సినిమాల్ని పూర్తి చేసి కొత్త సినిమాలతో రంగంలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్నారు. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'తండేల్' చిత్రీకరణ సింహభాగం పూర్తి చేసుకుంది. ఆయన కార్తీక్ దండు దర్శకత్వంలో తదుపరి సినిమాని చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డబుల్ ఇస్మార్ట్' దాదాపు పూర్తయింది. కొంత టాకీ, కొన్ని పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉంది. నాని కథానాయకుడిగా నటిస్తున్న 'సరిపోదా శనివారం' కూడా ఆగస్టు 29న విడుదల ఖరారైంది. ఇప్పటికే ఆయన 'దసరా' కలయికలో సినిమాని ప్రకటించారు. 'ఫ్యామిలీస్టార్'తో శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విజయ్ దేవరకొండ... వెంటనే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమా కోసం రంగంలోకి దిగనున్నారు. స్పై థ్రిల్లర్ కథతో భారీ హంగులతో రూపొందనున్న సినిమా ఇది. ఈ వేసవి తర్వాత పలువురు అగ్ర తారల సినిమాల విడుదలతోపాటు, వాళ్ల కొత్త సినిమాల చిత్రీకరణలతో చిత్రసీమలో కోలాహలం కనిపించనుంది.

## వెబ్ సిరీస్‌లోకి సంజయ్ లీలా భన్సాలి




హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. అయితే భన్సాలీ మొదటిసారిగా నిర్మాతగా మారి ఒక వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్‌తోనే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఇక ఈ వెబ్ సిరీస్ పేరు హీరామండి: ది డైమండ్ బజార్ ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి స్ట్రీమింగ్ తేదీని నిర్వహాకులు అనౌన్స్ చేశారు. ఈ సిరీస్‌ను 2024 మే 01 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.

## ఒకేసారి స్టార్ హీరోల పోటీ

### జూన్‌లో విడుదల కానున్న ముగ్గురి చిత్రాలు



హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరోలు ఒకే నెలలో పోటీ పడితే ఎలా ఉంటుంది. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం పండగే అని చెప్పొచ్చు. అలాంటి విజువల్ ఫీస్ట్ త్వరలోనే ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. త్వరలోనే ముగ్గురు స్టార్ హీరోలు ఒకేసారి బరిలో దిగబోతున్నారని తాజా అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్, ధనుష్, కమల్ హాసన్. ఈ ముగ్గురూ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న వారే కావడం విశేషం. కాగా వీటిలో ఒకటి లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఇండియన్ 2 కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూన్ 13 లేదా 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఓ వార్త ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. మరోవైపు విక్రమ్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని కూడా జూన్‌లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వ గా వస్తున్న ఈ చిత్రం నుంచి ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్న లుక్‌తోపాటు మరో లుక్ విడుదల చేయగా.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు. ఈ మూవీని జూన్ 7న విడుదలకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు చాలా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.

## గీతాంజలి మళ్లీ వచ్చింది..11న విడుదల




హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.

# భారతీయుడు 2 వచ్చేస్తున్నాడు..




హైదరాబాద్,ఏప్రిల్7 (అక్షరంన్యూస్)

సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, నేదురుమూడి వేణు, వివేక్ మరియు కాళిదాస్ జయరామ్ తదితరులు నటించారు. తాజాగా లైకా ప్రొడక్షన్స్ నుండి వచ్చిన ప్రకటన అభిమానుల హృదయాలను ఉర్రూతలూగించింది, 'ఇండియన్ 2' జూన్ 2024లో విడుదల కానుందని లైకా వెల్లడించింది. అలాగే మేకర్స్ కమల్ హాసన్ సేనాపతి పాత్రలో అతని ఐకానిక్ రోల్‌ను రివీల్ చేసే పోస్టర్‌ను ఆవిష్కరించింది. ధోతీ, కుర్తా సంప్రదాయ దుస్తులను ధరించి కమల్ హాసన్ ఐకానిక్ ఫోజ్ తో అదరగొట్టాడు. ఇక పోస్టర్ లో కమల్ పాత్ర ఏమిటన్నది క్లారిటీ వచ్చింది. అతడు వెనక్కి మడిచిపెట్టిన చేతులకు భేడీలు ఉన్నా తనదైన శైలిలో అవినీతిపరులకు కత్తి పోటు తప్పదని హెచ్చరిస్తున్న ఫోజ్ ఆకట్టుకుంది.

1996లో విడుదలైన భారతీయుడు అప్పట్లో క్లాసిక్ హిట్ చిత్రం. సమాజం నుండి అవినీతిని నిర్మూలించాలనే కనికరంలేని మిషన్‌తో అప్రమత్తంగా మారిన మాజీ స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతి కథతో ఇది రూపొందింది. దీనికి కొనసాగింపు కథతో ఈ చిత్రం రూపొందింది. ఈ చిత్రం 24 సంవత్సరాల విరామం తర్వాత శంకర్ %--% కమల్ హాసన్‌ల పునఃకలయికను సూచిస్తుంది. ఇండియన్ 2లో కమల్ హాసన్ అవినీతి శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న వృద్ధ సమరయోధుడిగా కనిపించనున్నారు. లైకా ప్రొడక్షన్స్-రెడ్ జెయింట్ మూవీస్ సంయుక్తంగా నిర్మించారు. శంకర్, బి. జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణ కుమార్ కలిసి రాసిన స్క్రీన్ ప్లేతో, ఇండియన్ 2 మరో స్థాయిని ఆవిష్కరిస్తుందని భావిస్తున్నారు. సుభాస్కరన్ అల్లిరాజా కు చెందిన లైకా ప్రొడక్షన్స్ .. ఉదయనిధి స్టాలిన్ కి చెందిన రెడ్ జెయింట్ మూవీస్ మద్దతుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

# ముంబై గెలిచింది

- అదరగొట్టిన రోహిత్, షెఫర్డ్, డేవిడ్
- 29 పరుగులతో ఓడిన ఢిల్లీ
- కొట్జీకి 4 వికెట్లు
- స్టబ్స్, షా పోరాటం వృథా

ముంబై:ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)



ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ముంబై హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఎట్టకేలకు బోణీ కొట్టింది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' రొమారియో షెఫర్డ్ (10 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 39 నాటౌట్) ఊచకోతతో.. ఐపీఎల్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 29 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. ఢిల్లీ కూడా తుదికంటా పోరాడినా.. షెఫర్డ్ చివరి ఓవర్ విధ్వంసమే రెండు జట్ల మధ్య తేడా చూపించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 234 పరుగులు చేసింది. వాంఖడేలో ముంబైకిదే అత్యధిక స్కోరు. రోహిత్ శర్మ (27 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49), టిమ్ డేవిడ్ (21 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 45 నాటౌట్), ఇషాన్ కిషన్ (23 బంతుల్లో 42), హార్దిక్ (39) రాణించారు. అక్షర్ పటేల్, నోకియా రెండేసి వికెట్లు పడగొట్టారు. ఛేదనలో ఢిల్లీ ఓవర్లన్నీ ఆడి 205/8 స్కోరు మాత్రమే చేసింది. స్టబ్స్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 71 నాటౌట్), పృథ్వీ షా (40 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 66), అభిషేక్ పోరెల్ (41) పోరాటాలు వృథా అయ్యాయి. కొట్జీ 4, బుమ్రా 2 వికెట్లు పడగొట్టారు. వరుసగా మూడు మ్యాచ్‌ల ఓటమి తర్వాత ముంబైకిది తొలి గెలుపుకాగా.. ఆడిన 5 మ్యాచ్‌ల్లో నాలుగు ఓడిన ఢిల్లీ పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానానికి దిగజారింది. జోరు తగ్గిన పవర్‌ప్లే..: భారీ లక్ష్యం కోసం బరిలోకి దిగిన ఢిల్లీ.. పవర్‌ప్లేలో ఆశించినంత వేగంగా పరుగులు చేయలేకపోవడం ఒకరకంగా ఓటమికి కారణమైంది. ఓపెనర్ వార్నర్ (10) స్వల్ప స్కోరుకే వెనుదిరిగినా.. మరో ఓపెనర్ షా, అభిషేక్ రెండో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యంతో జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. 10 ఓవర్లు ముగిసే సరికి ఢిల్లీ 94/1తో పోటీ ఇచ్చేలా కనిపించింది. కానీ, షాను బుమ్రా బౌల్డ్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఈ దశలో పోరెల్‌తో కలసి మూడో వికెట్‌కు 34 పరుగులు జోడించిన స్టబ్స్.. తుది వరకూ ఒంటరి పోరాటాన్ని కొనసాగించాడు. అభిషేక్‌ను బుమ్రా.. పంత్ (1)ను కొట్జీ అవుట్ చేయడంతో ఢిల్లీ ఆశలు వదిలేసుకొంది. 19వ ఓవర్‌లో అక్షర్ పటేల్ (8) రనౌట్ అయినా.. స్టబ్స్ మూడు సిక్స్‌లు బాదడంతో ఢిల్లీ 201/5తో నిలిచింది. చివరి ఓవర్‌లో క్యాపిటల్స్ విజయానికి 35 పరుగులు కావాల్సి ఉండగా.. లలిత్ (3), కుశాగ్ర (0), రిచర్డ్‌సన్ (2)ను అవుట్ చేసిన కొట్జీ.. 4 రన్స్ మాత్రమే ఇచ్చాడు.

**దుమ్మురేపిన రోహిత్..:** ఆరంభంలో రోహిత్ శర్మ.. ఆఖర్లో షెఫర్డ్ వీరహారంతో ముంబై భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఓపెనర్లు ఇషాన్, రోహిత్ అదిరే ఆరంభాన్నిచ్చారు. అయితే, రోహిత్‌ను బౌల్డ్ చేసిన అక్షర్.. 80 పరుగుల భాగస్వామ్యాన్ని బ్రేక్ చేశాడు. ఈ సీజన్‌లో తొలిసారి బరిలోకి దిగిన సూర్యకుమార్ (0)ను నోకియా డకౌట్ చేశాడు. 11వ ఓవర్లో ఇషాన్‌ను అక్షర్ అవుట్ చేయగా.. తిలక్ వర్మ (6) ఎక్కువసేపు క్రీజులో నిలవలేక పోయాడు.



# స్వల్ప ఛేదనలో తడబడ్డ గుజరాత్.. లక్నో హ్యాట్రిక్ విన్

ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్) ఎకానా స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్ విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 5 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. అయితే స్వల్ప చేదనలో గుజరాత్ టైటాన్స్ జట్టు తడబడింది. 18.5 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌటైంది. దీంతో లక్నో జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో నాలుగు నుంచి మూడో స్థానానికి ఎగబాకింది.

164 పరుగుల చేజ్‌లో గుజరాత్ కెప్టెన్ గిల్ (19) పరుగులు చేసి యశ్ ఠాకూర్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. ఆ తరువాత కేన్ విలియమ్‌సన్ ఒక్క పరుగు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. ఆ తరువాత ఓవర్లో కీపర్ బీఆర్ శరత్(2) అవుట్ అయ్యాడు. గుజరాత్ స్కోర్ ఒక్కసారిగా 54-0 నుంచి 61-4 పడిపోయింది. ఆ వెంటనే 12 పరుగులు చేసిన దర్శన్ నల్కండే వికెట్ కోల్పోయింది గుజరాత్. దీంతో 80 పరుగుల వద్ద టైటాన్స్ 5వ వికెట్ కోల్పోయింది. తరువాత 17 పరుగులు చేసిన విజయ్ శంకర్ ఆరో వికెట్ రూపంలో అవుట్ అయ్యాడు. అదే ఓవర్లో రషీద్ ఖాన్ డకౌట్ అయ్యాడు. 2 పరుగులు చేసిన ఉమేశ్ యాదవ్ నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. దీంతో 102 పరుగుల వద్ద గుజరాత్ 8వ వికెట్ కోల్పోయింది. 19వ ఓవర్లో 30 పరుగులు చేసిన రాహుల్ తెవాతియా యశ్ ఠాకూర్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తరువాత నూర్ యశ్ ఠాకూర్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. దీంతో లక్నో 33 పరుగులతో విజయం సాధించింది.

# ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రత్నదీప్ షాపింగ్ మాల్‌లో ప్రమాదవశాత్తు మంటలు






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 07/ అక్షరం న్యూస్ : ప్రమాదవశాత్తు ఓ షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండిపేట్ మండలం పరిధిలోని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రత్నదీప్ సెలెక్ట్ సూపర్ మార్కెట్ లో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న షాపింగ్ మాల్ లో మరమ్మత్తులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలకు తోడు దట్టంగా నల్లటి పొగ వ్యాపించడంతో మంటలను చూసిన సిబ్బంది బయటకు పరుగులు తీశారు. ఈ సమాచారాన్ని అగ్ని ప్రమాపక సిబ్బందికి అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## లక్ష్య ఫుడ్ వేస్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కేంద్రంను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ కే.నరేందర్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 07/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సర్కిల్లో ప్రజలకు దాహం తీర్చేందుకు ఉచిత మజ్జిగ కేంద్రంను లక్ష్య ఫుడ్‌వేస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మ్ కే.నరేందర్ అన్నారు. ఆదివారం ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఆయన వైస్ చైర్మెన్ కే.నరేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ అసలే వేసవి కాలం కావడంతో ప్రజలు సేద తీరేందుకు పానీయాలను స్వీకరిస్తారన్నారు. ఈ నేపథ్యంలో లక్ష్య ఫుడ్‌వేస్ ఆధ్వర్యంలో మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహాకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.బీరప్ప, ఎం.రాఘవ రెడ్డి, కే.సుధా కర్ రెడ్డి, బీ.రవికాంత్ రెడ్డి, రాజేష్, మధు, శివరాం రెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తం, ముత్యాలు, కిరణ్ కుమార్, మహేష్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎన్ సి కన్వెన్షన్ ఇఫ్తార్ విందు

- రాజేంద్రనగర్ సర్కిల్లో ఇఫ్తార్ విందు
- హాజరైన ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, ఎంపీ రంజిత్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌లు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 07/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ శివరాంపల్లీ లోని ఎస్ ఎన్ సి కన్వెన్షన్ హాల్లో మైనారిటీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫహీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల, మతాలకు చెందిన సుమారు వేలాది మంది పాల్గొని కలిసి మెలసి గా ఇఫ్తార్ విందు జరుపుకున్నారు. రంజాన్ పుణ్య మాసంలో అందరూ కలిసి మెలసి ఇఫ్తార్ విందు జరుపుకోవడం చాలా సంతోషకరమని ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, రంజిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫయిమ్ ఖురేషి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. నాయకులు దానం నాగేందర్, ఫిరోజ్ ఖాన్, బాబా ఫసియుద్దిన్ కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. మైనారిటీ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదాన శిబిరం విజయవంతం





**రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన చిన్నారి పాపగంటి అక్షర..**

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 7 ( అక్షరంన్యూస్)

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధు విద్యాలయం విద్యార్థిని పాపగంటి అక్షర రిబ్బన్ కట్ చేసి రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతో సహా మొత్తం 30 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. ఎండాకాలం సీజన్ లో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, జి.వి.రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణా కుమారి, పులి కృష్ణార్జునరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, సూతకాని ప్రేమ్ చంద్, పాపగంటి శృతి, పాపగంటి వేంకటేష్, ముగ్గు సందీప్, ఈలప్రోలు ప్రశాంత్, దోబ్బల సురేష్, సురబి వాసు, దేవరకొండ రఘురామ్, కమల్, అయ్యప్ప, మాగంటి సునీల్, వెల్పుల మారుతిరావు, శివకోటి విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ ప్రతిపాదిత డిజైన్ మార్చాలి..

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ఏన్కూరు :- సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం చేసే లింక్ కెనాల్ ప్రస్తుత ప్రతిపాదిత డిజైన్ మార్చాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఏన్కూరు లో జరిగిన తెలంగాణ రైతు సంఘం ఏన్కూరు, కారేపల్లి, కామేపల్లి మండలాల సంయుక్త సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించే అవకాశాలు పరిశీలన చేయాలని వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ ప్రస్తుత ప్రతిపాదిత డిజైన్ వినోబా నగర్ నుంచి ఏన్కూరు రేపల్లె వాడ మధ్య నుంచి తీసుకు వెళ్ళి ఏన్కూరు దాటిన తర్వాత సాగర్ కెనాల్ కు లింకు చేయాలనే ప్రతిపాదన ప్రకారం జిల్లా లో ఐదు మండలాల్లో సాగునీరు అందించే అవకాశాలు ఉంటాయని, వైరా రిజర్వాయర్ కి బ్యాక్ వాటర్ ద్వారా ఇచ్చే అవకాశం ఉంటుంది అని అధికారులు చెబుతున్నారు అలాకాకుండా వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ ఏన్కూరు మండలం రాజలింగాల సమీపంలో చేయడం ద్వారా వైరా రిజర్వాయర్ కు నేరుగా సీతారామ ద్వారా గోదావరి జలాల ఇచ్చే అవకాశం ఉంటుంది అని కొణిజర్ల, ఏన్కూరు మండలాలు తోపాటు మరో ఎనిమిది మండలాల సాగర్ ఆయకట్టు కు కూడా సాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయి అని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి అని ఇప్పటి వరకు ఎలాంటి సాగు నీటి వనరులు లేని కామేపల్లి, కారేపల్లి మండలాల కు సాగునీరు అందించే ప్రయత్నం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ వజ్జా రామారావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతి బోయిన నాగేశ్వరరావు రైతు సంఘం మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు వెల్పుల రాములు , నామా కృష్ణారావు, రేపల్లె వాడ ఎంపిటిసి లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.




# చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందడం ఖాయం: తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 07/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీకి భారీ మెజారిటీని అందించాలని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీజేపీ గెలువాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ గారు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకు వెళ్తూ వివరించడం జరిగిందన్నారు. అదే విధంగా కమలం పువ్వు గుర్తుకు వోట్ వేసి చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేరర్ రెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల ఆశీర్వాదంతో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యంత భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నముని మల్లేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్, రావుల భాస్కర్, సంతూ గౌడ్ , సిహెచ్ వెంకటరమణ, గోపాల్ నాయక్, కోవ్వాకుల బాబు , రమేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చెన్నమ్మ, రాజలింగం , రాజ్ కుమార్, రామారావు, బొల్లా రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెరవేరిన పొంగులేటి శపథం

- బాలసాని దారేటు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ జీరో

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 7/ అక్షరం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ నుండి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే జెండా మార్చేశారు. బీఆర్ఎస్ నుండి గెలిచిన ఆయన కాంగ్రెస్లో చేరిపోయారు. చాలాకాలంగా బి ఆర్ ఎస్ తో అంటి ముట్టనట్టు ఉన్న తెల్లం గతంలో ఒకసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కొన్ని రోజుల క్రితం ఇల్లందులో మంత్రి తుమ్మల నాగేశ్వరావు నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పాల్గొన్నారు. తుక్కుగూడ సభలో కూడా ఆయన పాల్గొన్నారు. ఎట్టకేలకు ఆయన బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గెలిచిన ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీ బీఆర్ఎస్ పార్టీ కాపాడుకోలేకపోయింది. పార్టీలో ఉన్నాయన బయటికి వెళ్లకుండా అధిష్టానం ఏ ప్రయత్నం చేసినట్టు కనిపించడం లేదు. గతంలో బీ ఆర్ఎస్ టికెట్ తెల్లం కి ఇవ్వద్దని విభేధించి చి బిఆర్ఎస్ నుండి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో చేరారు. ఇప్పుడు తెల్లం కూడా కాంగ్రెస్ లో చేరటం తో బాలసాని ఇప్పుడేం చేస్తారో వేచి చూడాల



## బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం : కొండా సంగీతరెడ్డి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 07/ అక్షరం న్యూస్

చేవెళ్ల ఎంపీగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమని బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతరెడ్డి అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్ లో మహాత్మా గాంధీ పార్కులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో ఆమె కాసేపు ముచ్చటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంగీతరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూబీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించడం వల్ల అభివృద్ధిని పట్టం కట్టినవారమవుతామని తెలిపారు. బీజేపీ రాష్ట్రంలోనూ హవా చూపడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సి బీరప్ప, కో ఆప్షన్ మెంబర్ లక్ష్మి, నాయకులు శంకర్ సింగ్, వేణు, కే.శ్రీనివాస్ రెడ్డి, అనిత దేవి, స్రవంతి, ఆనందరావు, శివరాం రెడ్డి, వినోద్, శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు దాహార్తిని తీర్చే కేంద్రాలు - సీనియర్ నాయకులు మద్దెల ప్రేమ్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 07/ అక్షరం న్యూస్ : చలివేంద్రాలు వేసవిలో దాహార్తిని తీర్చే కేంద్రాలని సీనియర్ నాయకులు మద్దెల ప్రేమ్‌గౌడ్ వ్యాఖ్యానించారు. ఆదివారం ప్రశాంత్ నగర్ కాలనీవాసులు విజయ్ పద్మనాభన్ ఆయన స్నేహితులతో కలిసి చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. తీవ్రమైన ఎండల నేపథ్యంలో పాదచారులకు ఉచిత మంచి నీటి ద్వారా దాహం తీర్చడం పుణ్య కార్యమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు బాధ్యతగా మంచి మనుసున్న వారు ముందుకు రావటం చాలా సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేయంసీ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం

**బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా ..**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 7/ అక్షరం న్యూస్ :

భద్రాచలం మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నటువంటి కోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచల పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నటువంటి ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజల మన్నులను పొందాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల మనిషి మాజీ, మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ ని ఆర్థిక మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేంద్రం నుంచి కూడా అభివృద్ధిని తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని సర్వనా సుందరంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలకు వివరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,అన్నెం రామిరెడ్డి,, తుమ్మల రాణి, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కళ్యాణం పచ్చ తోరణం గా కల్పవృక్ష నారసింహుని సన్నిధి..

**ప్రతి నిత్యం భక్తుల రాకతో జనసంద్రంగా మారుతున్న వైనం....**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 7/ అక్షరం న్యూస్ : కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధి ప్రతి నిత్యం భక్తులరాకతో జన సంద్రాన్ని తలపిస్తున్నది.ఇక్కడ కొలువైన కల్పవృక్ష నారసింహుడు కోరిన కోర్కెలు తీరుస్తున్నాడని, ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరడం తో ప్రతి నిత్యం సుదూర ప్రాంతాలనుండి సామాన్య ప్రజానీకం తోపాటు విఐపి లు సైతం స్వామివారిని దర్శించి తరిస్తున్నారు.ఈరోజు డీటీఓ కిషన్ రావు కుటుంబం తో పాటు ఆరవ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినదని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నిత్యం భద్రాచలం వచ్చే భక్తులు రామదర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహ స్వామి వారిని దర్శిస్తూ తరిస్తున్నారని ఇక్కడ కొలువైన స్వామిని సాక్షాత్తు లక్ష్మీనారసింహుడే ప్రసాధించాడని అన్నారు.అంతేకాకుండా ఇక్కడ స్వామి వారి దర్శనం చాలా ఆనందం గా ఉన్నదని ఒకేసారి గోమాతను గోవిందున్ని దర్శనం చేసుకునే అదృష్టం మాకు దక్కిందని కలియుగంలో కోరి కొలిస్తే కోర్కెలు తీర్చే భగవంతుడు కల్పవృక్ష నారసింహుడని విని స్వామి వారి దర్శనం కొరకు వచ్చామాని డీటిఓ కిషన్ రావు అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి, డీటిఓ కిషన్ రావు, కమాండెంట్ అంజయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులు తరలిస్తున్న వ్యాన్ పట్టివేత



జ్యోతి నగర్ ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆదివారం ఉదయం 5:30 గంటల సమయంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ వద్ద అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్ పట్టుకుందామని ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. బత్తుల కొమురయ్య నివాసం రాములపల్లి గ్రామము ఎలిగేడు మండలం అను వ్యక్తి చెన్నూరు మండలం బంధం పల్లి సంతలో మూడు ఎడ్లు ఒక ఆవు మరియు ఒక లేక దూడను కొనుగోలు చేసి ఎలాంటి రసీదు లేకుండా మరియు వెటర్నరీ డాక్టర్ గారి అనుమతి లేకుండా %ుూ.02.ఖజ%.2293 అనే మినీ వ్యాన్ లో పరిమితికి మించి పశువులను ఎక్కించి వాటిని హైదరాబాద్కి అక్రమంగా తరలిస్తుండగా హ్యాండ్స్ టు సర్ అనే ఎన్జీవో సంస్థ వ్యవస్థాపకుడు దేశినేని అరవిందస్వామి నివాసము శాంతినగర్ ఎన్టిపిసి అను అతడు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో వ్యాన్ ఆపి ఎన్టిపిసి ఎస్ఐ పి ఉదయ్ కిరణ్ కి సమాచారం ఇవ్వగా ఎస్ఐ గారు తన సిబ్బందితో అక్కడికి చేరుకొని అట్టి వ్యాన్ ని పోలీస్ స్టేషన్ కు తరలించి పశువులను ఎన్జీవో సంస్థకు అప్పగించినారు.పరిమితికి మించి పశువులను తరలిస్తున్న బత్తుల కొమురయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ఎవరైనా కానీ చట్ట విరుద్ధంగా మూగజీవాలను హింసించడం గాని అక్రమంగా రవాణా చేయడం గాని చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి బోనాల పండుగ...



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 07 (అక్షర న్యూస్)

తిమ్మాపూర్ మండలంలోని నేదునూరు గ్రామంలో శ్రీ యాలాల మల్లన్న స్వామి ఆలయంలో బోనాల పండుగ నిర్వహించారు. ఒగ్గు కళాకారులు పూజల నడుమ శివశక్తుల పూనకాలతో డోలు వాయిద్యాల నడుమ నేదునూర్ లక్ష్మీదేవి పల్లి గ్రామాల ప్రజలు ఆదివారం రోజున సాయంత్రం స్వామివారికి భక్తితో బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల ప్రజలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్,యువజన సంఘాల నాయకులు బిజెపిలో చేరిక...



శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 7(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేశవపట్నం,కరీంపేట,ఆర్కాండ్ల గ్రామాల టిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సమక్షంలో కాజా పాషా, రాసమల్ల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్లు చెర్ల శ్రీనివాస్,బొంగోని కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్,యువజన నాయకులు పంజాల అనిల్ గౌడ్,కూనారపు శ్రీధర్,బైరి రాజు,బొంతల రవి,మేడిశెట్టి రాజేష్, గుర్రం పవన్,రాసమల్ల సుధాకర్, రాసమల్ల రాజు,జూపల్లి రమేష్ లు కాషాయం గూటికి చేరారు.సంజయ్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ఆరు గ్యారంటీలను నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు.మోదీని మూడోసారి ప్రధానమంత్రిగా యావత్ భారతదేశం కోరుకుంటుందని అన్నారు. కరీంనగర్ గడ్డలో కాషాయపు జెండా ఎగురుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి,అలివేలు సమ్మిరెడ్డి,రాష్ట్ర నాయకులు దండు కొమురయ్య,సీనియర్ నాయకులు దొంగల రాములు,కొయ్యడ అశోక్ పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు జివిఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ సుధాగోని సదయ్య గౌడ్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామక్రిష్ణ రావు జన్మదినం సందర్భంగా ఆదివారం లయన్స్ క్లబ్ సహకారంతో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు అల్పహారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు దరిపల్లి వేణుకుమార్, మస్కురి నరేష్, బొలుమల్ల రాకేష్,మంగపట్నం శ్రీరామ్, బీనపల్లి సంపత్, రమేశ్,విష్ణువర్ధన్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ జర్నలిస్టులతో ఎమ్మెల్యే



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని అరుంధతి ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలోని ఆరు మండలాల పాత్రికేయులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...... తెలంగాణ ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు కూడా తమవంతు తోడ్పాటునందించాలని,గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ,ప్రైవేటు భూముల ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగాయని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో నిర్నిరోధంగా సాగించిన రసమయి భూకబ్జాలు, అక్రమాలను వెలికి తీయాల్సిన అవసరం పాత్రికేయులకు ఉందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ,ప్రైవేటు భూములను కబ్జా చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని,ఆస్తులు సంపాదించుకోవాలన్న తపన తనకేమాత్రం లేదన్నారు. తాను ఉద్దేశపూర్వకంగా తప్పిదాలకు పాల్పడబోనని, నా వల్ల ఏదేని తప్పిదం జరిగితే సవరించుకోవడానికి కూడా సంశయించబోనన్నారు.నియోజవర్గంలోని పాత్రికేయులందరితో తనకు సత్సంబంధాలున్నాయని, వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, సమస్యల గురించి తనకు తెలుసుని అన్నారు. ఎన్నికల అనంతరం జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 2014 నుంచి ప్రధాని నరేందర్ మోడీ గ్రాఫ్ పడిపోతున్నదని, స్కామ్ లతో ఆయన పాలన అవినీతిమయమైందని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు.ఎలక్ట్రోరల్ బాండ్ల వ్యవహారం అతి పెద్ద స్కామ్ గా అవతరించిందని, లిక్కర్ వంటి స్కామ్ లలో నిందితులుగా ఉన్న వ్యక్తులకు సంబంధించిన సంస్థలు, కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఎన్నికల బాండ్ల కొనుగోళ్లకు చెందిన డబ్బు బీజేపీ ఖాతాలో జమ కావడమే ఇందుకు కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల వేళ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పార్టీలపై ఎగదోయడం, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఎంత వరకు సమంజసమని కవ్వంపల్లి ప్రశ్నించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రింట్%డ%ఎలక్ట్రానిక్ పాత్రికేయుల, ప్రతినిధులు, వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## శంకరపట్నం జర్నలిస్టులతో ఎమ్మెల్యే..



శంకరపట్నం/ కరీంనగర్/ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్ )

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో అరుంధతి ఫంక్షన్ హాల్ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. ఈ సమావేశంలో శంకరపట్నం మండల జర్నలిస్టులు జర్నలిస్టులకు నివేశిత స్థలాలు కేటాయించాలని, ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని అన్నారు.గత ప్రభుత్వంలో జర్నలిస్టు లపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## అక్రమ మద్యం పట్టివేత వ్యక్తిపై కేసు నమోదు




శంకరపట్నం/ కరీంనగర్/ఏప్రిల్ 7(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేశవపట్నం వైన్స్ లో అక్రమ మద్యం సరఫరా చేస్తున్న బెల్ట్ షాప్ యజమాని పై కేసు నమోదు ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. పోలీసుల వివరాలు సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాబుద్దీన్ కేశవపట్నం వైన్స్ లో అక్రమంగా మద్యం కొనుగోలు చేస్తున్నారన్న సమాచారంతో రూ.3210 విలువైన మద్యం ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ అమలైనందున అక్రమ మద్యం కొనుగోలు చేసిన,అమ్మిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



శంకరపట్నం ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్) :

శంకరపట్నం మండలంలోని కన్నాపూర్,ధర్మారం,ఇప్పలపల్లి, మొలంగూర్,ముత్తారం, కొత్తగట్టు గ్రామాలలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. డప్పు చప్పులతో, బోనాలతో తరలి వెళ్లిన మహిళలు చల్లంగా చూడు తల్లి అంటూ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామాలలోని ప్రతీ ఇంటి మహిళలు బోనం తీసి, డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 7(అక్షరం న్యూస్)

మెట్టుపల్లి పిఏసిఎస్ పరిధిలోని కన్నాపూర్,ధర్మారం, అర్కండ్ల పరిధిలోని ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం సీనియర్ అసిస్టెంట్ వేముల శ్రీనివాస్ ప్రారంభించారు.రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా రైతు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలన్నారు ఈ కార్యక్రమంలో రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

## నల్ల నీటితో దాహం తీర్చుకుంటున్న మేక



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 07(అక్షరం న్యూస్)0 రాష్ట్రంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు రాష్ట్రమందట సగటు 41 డిగ్రీల డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి ఓదెల మండలంలోని ప్రజలు వేటితో రాటత్తిపోతున్నారు గత మూడు రోజులుగా పెరుగుతున్న వేడి ఆదివారం మరింత తీవ్ర స్థాయికి చేరింది గడిచిన ఐదేళ్లలో లేనంతగా సాధారణ కన్నా 6.1శీ అదనంగా నమోదవుతుంది తీవ్రంగా ఎండ కాస్తుండడంతో తీవ్రమైన ఎండ తగలడంతో మూగజీవాలకు నీటి కొరత ఎక్కువైంది మూగజీవాలకు త్రాగునీరు లేక అల్లాడుతున్నాయి ఈ తరుణంలో ఇండ్లనే నల్లను ఓపెన్ చేసి ఓ మేక నీరు తాగడం అక్షరం కెమెరాకు చిక్కింది స్థానిక వివరాల్లోకి వెళ్తే ఓదెల గ్రామానికి చెందిన ఓ రైతుకు చాలా మేకలు ఉన్నాయి మేత మేడం కోసం తాను వాటిని వదులుతున్న సమయంలో దాహం ఎక్కువ వెంటనే నల్ల ఉన్న ఏరియా కెళ్ళి ఆ నల్లని నోటితో ఓపెన్ చేసి నీళ్లు తాగడం విశేషంగా కనబడ్డది.

## బాధితకుటుంబాన్ని పరామర్శించిన పుప్పాల



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 7 : మండలంలోని ఫతేషాపూర్ గ్రామానికి చెందిన139వ బూత్ అధ్యక్షులు బండ ఉమేష్ మృతి చెందగా అతని దేహానికి బిజెపి మండల అధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్ పూలమాలతో నివాళులర్పించి, బాధితకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి పరామర్శించారు, అతనితోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు,జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్,సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్,మండల ప్రధాన కార్యదర్శి రంజిత్ గౌడ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్,తూడి మహేష్,యామంకి కొమురెల్లి,దొరగొల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు ఎక్కిన డ్రైనేజీ నీళ్లు

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**పలుమార్లు పిర్యాదు చేసిన పలితం శూన్యం**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 07 అక్షరం న్యూస్

మున్సిపాలిటీ పరిధి రంగంపల్లిలో గల 10 వార్డు లక్ష్మీ నగర్ లోని సీసీ రోడ్డు పైకి డ్రైనేజీ నీళ్లు నిలిచిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదివరకు డ్రైనేజీ నీళ్ల వ్యవస్థపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. అయినప్పటికి డ్రైనేజీ నీళ్ల సమస్యను పరిష్కరించండం లో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లక్ష్మి నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీళ్లు ఒకచోట తయారీ చెరువుల మారి సి సి రోడ్డు పైకి రావడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు చేరడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వెంటనే డ్రైనేజీ నీళ్ల సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపనట్లయితే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు

## రైతన్నలకు బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద రావు పరామర్శ



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 7 /అక్షరంన్యూస్ :/

వ్యర్థ రాజకీయ ప్రేలాపనలు మాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు కోరారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల పర్యటనకు ముందుగా ఆయన ఖమ్మం రూరల్ పరిధిలోని రైతులను గీత కార్మికులను కలిసి మాట్లాడారు సాగునీటి వసతి గిట్టుబాటు ధరలు వంటి అంశాలు రైతులతో చర్చించారు. అంతకుముందు పురాతన దేవాలయమైన శ్రీ శ్రీ సంగమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు శాలువాతో వినోద రావు సత్కరించారు. ఇకనుండి పాలేరు అసెంబ్లీ పర్యటనను జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బట్టు నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి వంగూరి ఆనందరావు దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోట మర్తి సుదర్శన్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ జిల్లా పార్టీ నాయకులు కన్నీటి కోటయ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## రైలు కింద పడి విద్యార్థిని ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 7:డిగ్రీ రెండవ సంవత్సరం పరీక్షలో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థిని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి. యశ్వంతపూర్ రైల్వే స్టేషన్ల మధ్య నిడిగొండ బ్రిడ్జి సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామానికి చెందిన మాశ పరమేష్ కూతురు సోని (20) డిగ్రీ సెకండ్ ఇయర్ పరీక్షలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై నిడిగొండ బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసు అధికారి ఆర్.రమణా రెడ్డి తెలి పారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫథార్ పార్టీ




మద్నూర్ /ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

పవిత్ర రంజాన్ సందర్బంగా ముస్లిం సోదరులకు ఇఫథార్ విందు పార్టీ పథలాపూర్ విశ్రాంతి భవనం వద్ద నిర్వహించడం జరుగుతుంది. తేది 08-04-2024 సోమవారం రోజున సాయంత్రం పూట జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ద్వారా నియోజక వర్గం ముస్లిం సోదరులకు ఇఫథార్ పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. నియోజక వర్గం మండలాలు మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, పెద్ద కొడపగల్, పిట్లం, నిజాంసాగర్, మొహ్మద్ నగర్ మండలాల ముస్లిం సోదరులు ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు నిర్వహించే ఇఫథార్ పార్టీ లో పాల్గొనాలని కోరారు. నియోజక వర్గం ఇఫథార్ పార్టీ నేషనల్ హైవే విశ్రాంతి భవనం పక్కకు పథలాపూర్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియ జేశారు.

## పాలేరు నియోజకర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 7 / అక్షరం న్యూస్ :/

తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గువ్వలగూడెం గ్రామంలో వి. అప్పారావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడులో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో ఎదులాపురం గ్రామంలోని మోసే బెతస్థ స్వస్థత మహాసభలకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల..అపూర్వ సమ్మేళనం




హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యాలయం లో 1995 - 2005 వరకు చదువుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు 20 ఏళ్ల తరువాత అదే పాఠశాలలో మళ్లీ కలుసుకున్నారు. 49 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు హాజరై సందడి చేశారు.ముఖ్య అతిథులుగా పాఠశాల నాటి ఉపాధ్యాయులు హాజరై జ్యోతి ప్రజ్వళన చేశారు. ముందుగా తనతో చదువుకొని, మృతిచెందిన స్నేహితులకు నివాళులర్పించారు.అప్పటి మధుర జ్ఞాపకాలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు గొల్లపల్లి లక్ష్మయ్య, రాజిరెడ్డి గుడికందుల సుదర్శన్, బత్తిని మోహన్, మాడిశెట్టి శ్రీకాంత్, బత్తిని రాంబాబు, మార్పాక శ్రీనివాస్, హైమా, జమున, జయంతి, పావని, విద్యార్థులు ఉడుత శ్రీనాథ్ , చిట్కూరి రంజిత్ ,గన్ను వినిల్, సుతారి సతీష్, మొండెడ్ల శ్రావణ్, చిట్కూరి శ్రీనివాస్, తౌటం రాజేష్, గట్టు సురేష్, పిల్లల శ్రీధర్, లవన్ ,కిరణ్ , బొల్లంపల్లి రాజు, మార్పాటి ప్రవీణ్ రెడ్డి, తాళ్ల చరణ్, శ్రవణ్, భవ్య లావణ్య, బిందు, శ్రీహర్షిని, శ్రావణి అనంతలక్ష్మి, స్రవంతి , ప్రవళిక, జానకిరాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఖానాపురం, వైరాలోని బ్రహ్మణపల్లి, ఏన్కూర్ లోని కేసుపల్లి, కాలనీ నాచారం గ్రామాలు, జూలూరుపాడు మండల కేంద్రంలో పర్యటించనున్నారు.ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ ఛార్జ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

## టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



భద్రాద్రి జిల్లా /మంచుపల్లి/ ఏప్రిల్.07/ అక్షరం న్యూస్‌బీ టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో యూనియన్ నాయకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం మాట్లాడుతు టీబీజీకేఎస్ సభ్యత నమోదును కార్మిక సోదరులు అందరు కూడా తీసుకోవాలని, టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కార్మికులకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా కార్మికులకు సంక్షేమం కొరకు పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు గడప రాజయ్య, ఆంజనేయులు, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, తిరుపతి, సూరిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి విస్తృత స్థాయి సమావేశం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 7 :



రఘునాథపల్లి మండల బిజెపి విస్తృత స్థాయి సమావేశం మండలంలోని నిడిగొండ ఎస్ వి గార్డెన్ లోనేడు (సోమవారం) నిర్వహిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్ తెలిపారు ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని,ఆయనతోపాటు జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి సమావేశానికి హాజరు అవుతున్నారని తెలిపారు

ఈ విస్తృత స్థాయి సమావేశానికి మండలంలోని బూతు అధ్యక్షులు,బూత్ కి 10మందికి తగ్గకుండా కార్యకర్తలను రావాలని తెలిపారు అదేవిధంగా నూతన మండల కార్యవర్గం,మండల నాయకులు హాజరు కాగలరని కోరారు

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి...

**- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్...**



మహబూబాబాద్/కేసముద్రం /ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:-రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ,ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం రాత్రి కేసముద్రం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సమీపాన ఉన్న మసీద్ లో ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని,ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు.రాబోయే రంజాన్ వినని ముస్లిందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి శ్రీనాథ్ రెడ్డి,నజీర్ అహ్మద్,కమటం శ్రీను,నీలం దుర్గేష్,వీరునాయక్,హరీష్ నాయక్,శివకుమార్,భీమా నాయక్,మహేందర్,నజ్జు,రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు...

## నేటి నుంచి రెండు రోజుల పాటు వర్షాలు..



ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:-

వేసవి ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్తను అందించింది. నేటి నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కొన్ని ప్రాంతాల్లో.. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే ఛాన్స్ కూడా ఉందని స్పష్టం చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లగా మారే అవకాశం ఉందని ఐఎమ్‌డీ తెలిపింది.కాగా గత 10 రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మరి ముఖ్యంగా గడిచిన నాలుగు రోజుల్లో రోజుకు 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగడంతో తీవ్రమైన ఎండతో ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ వర్ష సూచన వార్తలు తెలపడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# మున్నేరు చెక్ డాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్..







ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం అర్బన్ మండలం కార్పొరేషన్ దానవాయిగూడెం మున్నేరు చెక్ డ్యామ్ వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్.ఆదివారం సాయంత్రం కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెం ఫిల్టర్ బెండ్లను, వాటర్ లెవెల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, ఇంజనీర్ లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోకలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింహారావు, ఇ ఇ మంగళపూడి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇ. ఇ. రంజిత్, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, అర్బన్ తహాసిల్దార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు..





**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు..**

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఖిల్లా లోపల ఉన్న మసీదులో ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఇఫ్తార్ విందు ఇచ్చారు.రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నేతలను కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, కార్పొరేటర్ షౌకత్ అలీ , ఎం.డి కుమార్, శీలంశెట్టి వీరభద్రం ,ఎస్.కె మక్బూల్, డివిజన్ మైనార్టీ నాయకులతో పాటు పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నాయకులు తాళ్లూరి హరీష్,సరిపూడి సతీష్, గోపి, రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## లిల్లీ ఇక డోస్ పెంచొద్దు

ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:-

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ, మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ నటించిన టిల్లు స్క్వేర్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమాలో టిల్లు కామెడీ, డైలాగ్స్ కు యూత్ ఫిదా అయిపోయారు. రిపీట్ మోడ్ లో సినిమా చూసేస్తున్నారు కుర్రాళ్లు.అయితే ఈ సినిమా విజయం వెనుక ఎన్నో కారణాలు ఉన్నా.. అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ షో కీలక పాత్ర పోషించిందని చెప్పాలి. బబ్లీ గర్ల్, సాంప్రదాయంగా ఉండే అమ్మాయిగా టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకున్న అనుపమ.. ఈ సినిమాతో తనలోని మరో రూపం చూపించింది. గ్లామర్ గేట్లు ఎత్తేసి మరీ యాక్ట్ చేసింది. కారులో సిద్దుతో కలిసి ఘాటు లిప్ లాక్ సీన్లో నటించి అదరగొట్టింది. దీంతో ఆమె ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రియులు షాక్ అయ్యారు. ఇన్నాళ్లు ఇలా హోమ్లీగా కనిపించిన అనుపమ.. ఎందుకు బోల్డ్ క్యారెక్టర్ చేసిందని తెగ ప్రశ్నలు వేశారు. అయితే నటిగా అన్ని పాత్రలు చేయాలని ఆమె ఆన్సర్ ఇచ్చింది. లిల్లీ రోల్ కోసం ఎంతో కష్టపడ్డానని కూడా చెప్పింది. రొమాంటిక్ సీన్స్ ఎంతో ఈజీ అనుకుంటారని, కానీ నేచురల్ గా చేయడం చాలా కష్టమని చెప్పింది. చూసేవారికి ఎలా ఉన్నా.. చాలా అసౌకర్యంగా అనిపిస్తుందని తెలిపింది. మరి ఈ బ్యూటీ తన నెక్ట్స్ సినిమాల్లో ఇదే బోల్డ్ నెస్ ను కంటిన్యూ చేస్తుందా లేదా అని ఇప్పుడు నెట్టింట చర్చ జరుగుతోంది.

## పదేళ్ల పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదు

ఏప్రిల్ 7అక్షరం న్యూస్:-

ఎందరో పోరాటాలు, బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ లో పదేళ్ల పాలనలో ప్రజలకు న్యాయం జరుగలేదని తెలంగాణ జన సమితి అధ్య క్షుడు, ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ ఉద్యోగుల సంఘం మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజ రై మాట్లాడారు. మన ఉద్యోగాలు, మన నీళ్లు, మన నియామకాల నినాదం గాలికి వదిలేశారని, కొద్ది మందికే సంపద మిగిలిందని, నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆశపడ్డ నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని, తెలంగాణ ఏర్పాటులో సింగరేణి కార్మి కుల పాత్ర మరిచిపోలేనిదని, 45రోజుల పాటు సమ్మె చేసి దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా తెలం గాణ సస్యశ్యామలం అవుతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. సింగరేణి కార్మికులకు ఫేస్‌వర్క్‌పై అలవెన్సులు చెల్లించాలని, కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గులో లాభాల వాటాపై 40శాతం లాభాల వాటా ఇవ్వాలని, ఓపెన్‌కాస్టులతో కాలుష్యం వెదజల్లు తుందని, వీటి స్థానంలో భూగర్భ గనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులను పర్మినెంట్ చేయాలని, మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికుల పిల్లలకు 80శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, సొంతింటి పథకం ద్వారా ఇల్లు ఇవ్వాలని, పదవీవిరమణ పొందిన కార్మికులకు రూ.20లక్షల హెల్త్ కార్డు, కార్మికులకు రూ.20లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని, కార్మికులు పని చేసేచోట నాణ్యమైన పనిముట్లను సమకూర్చాలని, కార్మికులందరికి క్యాడర్ స్కీం ఐదు సంవత్సరాలకు కుదించి అమలు చేయాలని, డిస్మిస్ కార్మికులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అందరికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రామగుండం రీజియన్ కమిటీ అధ్యక్షులు కామెర గట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు గురిజాల రవీందర్‌రావు, సీనియర్ జర్నలిస్టు ఎండీ మునీర్, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథ్, రాములు, ఈదునూరి నరేష్, దేవి సత్యం, కనకయ్య, శేఖర్, వెంకటేషం, కుమార్, భీమయ్య, రాయలింగు, రాయపోషం, సలీంబేగ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అంబటి శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 7 అక్షరం న్యూస్:** తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమనేత, నాడు జేఏసీ కన్వీనర్ గా సబ్బండ వర్గాల ప్రజల మన్ననలు పొంది,బడుగు బలహీన వర్గాల ప్రజాగొంతుక గా,విప్లవ భావాలను పునికిపుచ్చుకొని,ఎందరో నేలకొరిగిన అమరవీరుల ఆశయ సాధకుడు, నేడు సమాజంలో ప్రజా సమస్యల సాధన కోసం ప్రతిఘటించే యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న శ్రీ అంబటి శీనన్న నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,వారు ప్రజాక్షేత్రంలో ప్రజలకు మరింత సేవలు అందించడానికి వారికి ఆ భగవంతుడు ఎల్లవేళలా తోడుండాలని మనసారా కోరుకుంటూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగం గౌడ్ ,దండెం రతన్ కుమార్, ఖానాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి,ఆదివాసి నాయకులు కొట్టెం నర్సయ్య, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ నిధులను నిరుద్యోగ ముస్లింలపై ఖర్చు పెట్టాలి

**- ఎండీ.యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.07/అక్షరం న్యూస్‌బీ:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు నిరుద్యోగ ముస్లిం యువతపై ఖర్చు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షులు ఎండి. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రంజాన్ తోఫాలకు, ఇఫ్తార్ నిధుల కొరకు ప్రతి ఏటా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.50 కోట్ల నిధులని కేటాయించటం జరుగుతుందని, ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా నిధులు ఖర్చు చేసే పరిస్థితి లేనందును ఇట్టి నిధులతో ప్రతి నియోజకవర్గంలో ముస్లిం యువతకు కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసి, ఋణాలు అందుబాటులో తేవాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాల వల్ల నిజమైన లబ్దిదారులకు న్యాయం జరుగకపోవటంతో పాటు పథకం నీరుగారిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందుల నిధులను నిరుద్యోగ ముస్లిం యువతపై ఖర్చు చేసి వారికి ఉపాధి అవకాశాలి కల్పించాలని కోరారు.

## ఉగాది పర్వదిన వేడుకలు..



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 7 అక్షరంన్యూస్ :** నర్సంపేట పట్టణం యందు ఆర్యవైశ్య శుభకార్య వేదిక ప్రాంగణంలో ఆర్యవైశ్య మహిళా విభాగ నర్సంపేట అధ్యక్షులు శింగిరికొండ రజనీ గుప్త ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన వేడుకల భాగంలో ఆదివారం ఉదయం వేడుకలు ఏర్పాటు చేయగా ఆర్యవైశ్య మహిళా విభాగ్ సభ్యులు అందరూ పాల్గొనగా పిండి వంటలు ఉగాది బచ్చాలు పచ్చడ మామిడికాయలు మామిడి ఆకులు వేపాకు పిండి వంటలతో స్వీట్ బచ్చాలు హాట్ బచ్చాలతో ఉగాది సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది వేడుకలు ఆనంద ఉత్సవాలతో ప్రతిరోజు లాగా పండుగ పర్వదినం నా తల్లిదండ్రులను స్మరిస్తూ వయసులో పెద్దవారిని ముందస్తు గౌరవ సాంప్రదాయంలో గౌరవిస్తూ అక్క చెల్లెలు బంధుమిత్రులు పాడిపంటలు పశువు గోదా పచ్చగా అన్నదాత రైతు ఆనందాన్ని గుర్తు చేస్తూ పండుగ వేడుకలు తంబోలా గేమ్స్ తోఆనందంగా జరుపుకున్నారు కార్యక్రమంలో శింగిరికొండ రజనీ గుప్త, చందా స్రవంతి గుప్త, ఇమ్మడి పద్మ, వజినెపల్లి శారద, వేములపల్లి ఉమాదేవి, చెకిలం శారద, రాజ కళ, ప్రతిమ, అనూష సువర్ణ సుజాత సంగీత స్వరాజ్యం మంజుల సునంద సాగరిక పుష్పలత, మద్దేనపల్లి రమాదేవి, తదితరలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి శ్రీ సీతారామ సేవాసమితి చేయూత..

**- రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి స్థానిక రెండవ డివిజన్ పీకే రామయ్య క్యాంపులో నివాసం ఉంటున్న శివాని భర్తను కోల్పోయి ఐదుగురు అమ్మాయిలు ఒక అబ్బాయి పిల్లల తోపాటు వృద్దురాలైన అత్తమ్మ తో ఉంటున్నారు. వారి కుటుంబ దీన స్థితిని చూసి ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ శ్రీనివాస్ 1500, కార్తిక్ అనంతపూర్ 1000 రూపాయలు, సీతారామ సేవా సమితి 1000 రూపాయలు సభ్యుల సహకారంతో ఆదివారం బియ్యం రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. వారి ఇల్లు కూడా దయనీయంగా ఉంది వారికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఇంటికి సిమెంట్ ప్లాస్టింగ్ చేపిస్తే బాగుంటుందని గోలివాడ చంద్రకళ దాతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, కంది సుజాత, మేడి సుభద్ర, మందల రమాదేవి, మెడగొని స్వప్న, సరిత, లక్ష్మి, బిల్ల శ్రీదేవి, సిరికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా భారీ మెజార్టీతో ఎగరవేస్తాం

**- ఐలయ్య యాదవ్**

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్):** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించుకొని పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆశా బావ%శీ% వ్యక్తం చేసిన ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఓదెల మండలంలో కొలనూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ నిన్న తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ఐదు న్యాయలు ప్రకటించి దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని చెప్పడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 5 న్యాయమూర్తులు ఆర్థిక, సామజిక అభివృద్ధిని సాధించేందుకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను బలోపేతం చేసేందుకు, రైతులను, మహిళలను మరియు యువతను ప్రోత్సహించి వారి నైపుణ్యాలకు మెరుగులు దిద్ది భారత దేశాన్ని అన్ని రంగాలలో దృఢంగా చేసేందుకు తోడ్పడతాయి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 17 పార్లమెంటు స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరామనరావు నాయకత్వంలో పెద్దపెల్లి గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరవేసి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీ గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్ , మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య , గాజుల శివశంకర్, కాసారపు శ్రీనివాస్,ఒంటెల మోహనరెడ్డి, కర్రే లక్షమారెడ్డి, ఈదా కిశోర్, ఈదా పావనకుమార్ బండారి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగరం నుండి భద్రాచలం వరకు సగర సంఘం మహా పాదయాత్ర

**- రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో కొనసాగనున్న యాత్ర**

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 7 అక్షరం ప్రతినిధి:** భాగ్యనగరం నుండి భద్రాచలం వరకు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రాంభమైంది. తమ కుల గురువైన భగీరథుని వంశస్థుడైన శ్రీరాముడి కళ్యాణ వేడుకకు తమ జాతి నుండే ఇకపై ప్రతి యేటా ఆనవాయితీగా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈనెల 17న భద్రాచలంలో జరగనున్న సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలను ఆదివారం నగరంలోని కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షుడు మర్క సతీష్ సగరల ఆధ్వర్యంలో సగరులు చేపట్టిన పాదయాత్రను సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, బోన్స్ వాన దేశ కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ్ సాగర్, టి.యూ.డబ్ల్యు.జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సగర ఆత్మగౌరవభవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, స్పెషల్ గ్రేడ్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సగర లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి వారసుల్లో దిలీపుడు, అంశు మంతుడు, భగీరథుడి అనంతరం దశరథుడు, శ్రీరాముడు ఇలా సగర వారసత్వం ముందుకు సాగిందని అలాంటి ఇక్ష్వాకుల వంశాంకురమైన శ్రీరాముడి కళ్యాణానికి ప్రతి యేటా ఇకపై సగర సంఘం ఆధ్వర్యంలో పట్టు పీతాంబరాలతో పాటు ముత్యాల తలంబ్రాలు పంపించే ఆనవాయితీకి సగర సంఘం శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అని కొనియాడారు. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముడి వారసులుగా, సగరులుగా జీవనం సాగిస్తున్న తాము తమ కుల దైవమైన శ్రీరాముడి కళ్యాణానికి ఇక ప్రతి ఏటా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఆనవాయితీగా పంపిస్తామని, మొట్టమొదటిసారి కాబట్టే తాము పాదయాత్రగా తరలి వెళ్లి సమర్పించనున్నట్లు వివరించారు. పది రోజుల పాటు సాగే ఈ పాదయాత్రలో ఎక్కడికి ఆక్కడ సగరులు పాల్గొని విజయవంతం చేస్తారని వివరించారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సురేష్ సగర మాట్లాడుతూ గతంలో సగర సంఘం ఆధ్వర్యంలో తాము అయోధ్య వరకు పాదయాత్ర చేసిన చరిత్ర ఉన్నదని, ఇప్పుడు భద్రాచలం వరకు కూడా ఇదే తరహా పాదయాత్రతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ముఖ్య సలహాదారులు ఆర్. బి ఆంజనేయులు సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర సంఘం నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పుట్టినరోజున సేవా కార్యక్రమాలు సంతోషకరం





**- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్):** పుట్టినరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. స్థానిక బాలాజీ టవర్స్ నందు కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, క్లబ్ ఫస్ట్ లయన్ లేడీ సరిత పుట్టినరోజును పురస్కరించుకొని మోటమర్రి కి చెందిన జ్యోతి కి కుట్టు మిషన్ అందజేశారు. రోడ్డు పక్కన జిలేబి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న జగదీష్‌లి కు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగునులి అందజేశారు. అనంతరం వృద్ధాప్యంలో ఉన్న నిరుపేద మహిళకు చీరను అందించిన సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ క్లబ్ అధ్యక్షులుగా ఉన్న పెనుగొండ ఉపేంద్రరావు వృత్తితో పాటుగా ప్రవృత్తిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందించడం చాలా అభినందనీయమని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జిఎంటి కో-ఆర్డినేటర్ యు. శ్యాంబాబు, రీజనల్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, మాదినేని సునీత ,కట్ల సురేష్, తాడికొండ రాము, మరికంటి రాంగోపాల్, నంబూరు శ్రీనివాసరావు, కొమిరి శెట్టి శ్రీధర్, చెరుకూరి శ్రీనివాసరావు, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత, మిట్టపల్లి శ్రీనివాసరావు, పెనుగొండ రిసీవర్ష, చారుగుండ్ల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగూర్ల వెంకటేశ్వర్ల మీద అబండాలు వేయడం సమంజసం కాదు..



**- నాగూర్లపై ఆరోపణలు నిరాధారం..**
**- చిట్ ఫండ్ కంపెనీ తో నాగుర్లకు సంబంధం లేదు.**
**- బాపురావును పరామర్శించిన ఆరే సంక్షేమ సంఘ నాయకులు**

**వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 07/అక్షరం న్యూస్:** సమాజంలో మంచి పేరున్న నాగూర్ల వెంకటేశ్వర్లు పై సోమనాథ్ చిట్ ఫండ్ యజమాని బాపూరావు అబాండాలు వేయడం సమంజసం కాదని ఆరే సంక్షేమ సంఘ నాయకులు చెట్టుపల్లి శివాజీ అన్నారు. ఆదివారం ఆరే సంక్షేమ సంఘం, ఉద్యమకారుల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఉద్యమకారులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మోర్తాల చందర్రావు మాట్లాడుతూ సోమనాథ్ చిట్ ఫండ్ యజమాని బాపూరావు ఆత్మహత్య ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయనను మా ఆరే సంక్షేమ సంఘం తరఫున పరామర్శించడం జరిగిందని తెలిపారు. నిజా నిజాలు తెలుసుకొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే పెద్ద మనుషుల ద్వారా పరిష్కరించుకోవాలి కానీ ఆత్మహత్య ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. ఈరోజు కుటుంబ సభ్యుల ద్వారా తెల్సిన సమాచారం ఏమంటే సోషల్ మీడియాలో బాపూరావు పెట్టిన వీడియోలన్నీ పాతవి అని, వాటిని ఇప్పుడు సందర్భానుసారం వాడుకొని సానుభూతి పొందేందుకు ప్రయత్నించారని అన్నారు. చిట్ ఫండ్ నుండి నాగూర్ల వెంకటేశ్వర్లు బయటకు వచ్చినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. బాపూరావు ఆర్థికంగా దెబ్బతింటే ఆయన తన భార్యతో నాగూర్ల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి బ్రతిమాలితే తనకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చాడు తప్ప వీరిద్దరి మధ్య ఎటువంటి లావాదేవీ లేవని ఏమైనా లావాదేవీలు ఉంటే బాపూరావు ఖాతాదారుల మధ్య మాత్రం ఉన్నదని అన్నారు. బాపూరావు 46 మంది సభ్యులకు కోటి 90 లక్షల చెల్లించాల్సి ఉంది. దానికై నాగూర్ల పెద్దమనిషిగా మాట్లాడడే తప్ప బాపూరావును బెదిరించలేదని తెలిపారు. బాపూరావు జీరో పెట్టుబడితో వచ్చినట్లు నాగూర్ల వెంకటేశ్వర్ పై ఆరోపణ చేయడం తప్పు అని వెంకన్న పూర్తిగా డబ్బులు చెల్లించే కంపెనీలో భాగస్వామి అయినాడని తాను భాగస్వామ్యం విరమించుకున్నప్పుడు బాపూరావు డబ్బులు చెల్లించాడని తెలిపారు. బాపూరావు ఆరోపించినట్లు ఎల్ఐసి ఆఫీస్ దగ్గర ఉన్నా ప్లాట్, గోవర్ధన్ దగ్గర నుండి 2400 గజాల భూమి, ఇంకా ఏ ఇతర ఆస్తులైన వెంకన్నకు ఇచ్చినవి కాదని అది బాపూరావు తన ఖాతాదారులకు చెల్లించేందుకు మాత్రమే వెంకన్న కు ఇచ్చాడని తెలిపారు. త్వరలో బాపూరావుతో ఇరు వర్గాల సమక్షంలో మాట్లాడి ఖాతాదారులకు న్యాయం జరిగే విధంగా చూద్దామని తెలిపారు. జెండా రాజేష్ మాట్లాడుతూ రాజకీయ ఎదుగుతున్న నాగూర్ల పై బాపూరావు అబండాలు వేయడం సరైనది కాదని, రాజకీయంగా నాగూర్ల వెంకటేశ్వర్లు ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రయత్నిస్తున్నారని గుర్తు చేశారు. నాగూర్ల వెంకటేశ్వర్లు నమ్మిన వారికి న్యాయం చేసేందుకే బాపూరావుతో మాట్లాడరే తప్ప బాపూరావుకు కూడా న్యాయం జరిగే విధంగా వెంకటేశ్వర్లు ప్రయత్నించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అరే సంక్షేమ సంఘం నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్): పెద్దపెల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ పుణ్యక్షేత్రం ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు కోరుకున్న వారికి పొంగు బంగారం అయినా భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఉదయం నుండే భక్తులు అధికంగా చేరుకొని దర్శనానికి బారులు తీరారు స్వామివారికి అర్చనలు అభిషేకాలు బోనాలు పట్నాలు తలనీలాలు కోడెను కట్టుట గండ దీపం అనంతరం బంగారు పోచమ్మ మదన పోచమ్మ దర్శనాలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు

## జాతీయ స్థాయి ఎలక్ట్రిసిటీ బోర్డ్ టోర్నమెంట్ లో మెరిసిన కేటిపిఎస్ క్రీడాకారులు

**- జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను అభినందించిన చీఫ్ ఇంజనీర్ పి.వేంకటేశ్వరావు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.07/ అక్షరం న్యూస్:** జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించిన కేటిపిఎస్ 5,6,7 వ దశల క్రీడాకారులను కేటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరావు అభినందించారు. హర్యానా రాష్టంలోని కురుక్షేత్ర లో జరిగిన జాతీయ స్థాయి ఏలక్ట్రసిటి బోర్డ్ నిర్వహించిన మహిళ క్రీడలు మరియు పురుషుల క్యారమ్స్ ,చెస్ ,లాన్ టెన్నిస్ టోర్నమెట్లో పాల్వంచ కేటిపిఎస్ కు చెందిన 5,6,7 దశల మహిళా ,పురుషుల క్రీడాకారులు అన్ని విభాగాల్లో విజయకేతనం ఎగురవేసి కేటిపిఎస్ కు పతకాల పంట పండించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను కేటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు ,ఎం. ప్రభాకర్ , కె.శ్రీనివాస బాబు, ఎస్. యుగపతి,ఎస్.ఎన్. ఎస్ శేఖర్, గేమ్స్ సెక్రెటరీ వై.వెంకటేశ్వర్లు ,టి.విరస్వామి, క్రీడాకారులను అభినందించారు.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా, మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాలు

**- బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 7 అక్షరం ప్రతినిధి:** నల్లగండ్ల రత్నదీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షుడు రమేష్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అద్భుతం అని అన్నారు. ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులకు అభినందనలు తెలియజేశారు. శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లవేళలా భక్తులపై, ప్రజలపై ఉండాలని అన్నారు. భక్తులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని, వారి కళ్యాణం తిలకించి, ఆపై అన్న ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారిని మనసారా ప్రార్థించారని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ సంఘం ఉపాధ్యక్షుడు నరసింహ, ముదిరాజ్ తిరుపతయ్య, నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, బిసి సంఘం నాయకులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మండేలా గూడెంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 7 :** మండలంలోని మండలగూడెంగ్రామంలో తెలుగు నూతన సంవత్సరాది ఉగాదిపండుగను పురస్కరించుకుని మంగళవారం జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అనుమతితో మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మారపాకరాజశేఖర్, ద్యాగలరాజశేఖర్ లు ఒక ప్రకటనలో తెలిపారు,మొదటి నాలుగు స్థానాలు నిలిచిన జట్లకు మెమోంటోతో పాటు నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని,

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనివాలని కోరుకుంటూ ఈయొక్క టోర్నమెంట్ లో ఒక ఊరు నుండి రెండు టీంలకు మాత్రమే అవకాశం ఇస్తూ ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదని తెలుపుతూ,మండలంలోని కబడ్డీ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు,టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారుసంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9505474397. 9154848364.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక-మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

**- వి.పూజిత జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 7 అక్షరం ప్రతినిధి:** నల్లగండ్ల గ్రామ పరిధిలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్. కల్యాణం విశిష్టత తెలియచేస్తూ..పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. కల్యాణంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం. నరేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలు, మహిళలు, భారిసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ మంత్రి పెద్ద పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం రామగుండం ఎన్టిపిసి ఎస్ఎస్ గార్డెన్ లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించేలా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు,తను సాదాసీదా మనిషినని ప్రజల మధ్యలో ఉన్న నాయకుడిగా కొనసాగుతున్నానని ప్రజలు పిలిస్తే పలికే నాయకుడిని అన్నారు, తప్పించుకుని తిరిగే నాయకుడిని కాదని, ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటానని అన్నారు, 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని నాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటున్నానని అన్నారు, ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ నిజ స్వరూపం ప్రజలకు తెలిసిందని త్వరలోనే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు, మాట తప్పిన కాంగ్రెస్ను ఓడించి బుద్ధి చెప్పాలని అన్నారు మళ్లీ కాంగ్రెస్ ఓటు వేస్తే ప్రజలను మోసపోతారని అన్నారు,కాంగ్రెస్ పార్టీ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్టంలో ఒక్క రైతు కూడా చనిపోలేదని అనడం దుర్మార్గపు మాటలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 100 రోజుల్లో 2 09 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,దాసరి మనోహర్ రెడ్డి, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, దివాకర్ రావు, జడ్పీ చైర్మన్లు పుట్ట మధు, దావ వసంత ,జక్కు శ్రీహరి, తో పాటు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు







# కమ్యూనిస్టులకు అధ్యయనం ఆచరణ తప్పనిసరి..

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్):** కమ్యూనిస్టులు తమ జీవిత కాలాల్లో నిరంతరం అధ్యయనం చేస్తూనే ఆచరణ జోడించడం వల్ల ఫలితాలు సాధించడం కోసం కృషి చేయాలని మాజీ టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. మనోహర్ రాజు పిలుపునిచ్చారు.

స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ రాయల రవికుమార్ అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లో వారు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం లేని ఆచరణ, ఆచరణ లేని అధ్యయనం లక్ష్యం లేనిదని సమస్యలు పరిష్కరించుకునే దృష్టితో శాస్త్రీయ అవగాహన పెంచుకోవడం కోసం గ్రంథాలను అధ్యయనం చేయడం మార్క్సిస్టు దృక్పథమన్నారు. విప్లవకారులకు గమ్యం పట్ల ఉండవలసిన పట్టుదల ఆ పట్టుదలకు పునాదిగా ఉండే రాజకీయ సైద్దాంతిక అవగాహన పెంపొందించుకోవడం అవసరమన్నారు. సమాజ మార్పు కోరుకునే కమ్యూనిస్టులు బాధ్యతాయుతమైనటువంటి అధ్యయనం పట్ల దృష్టి సారించాలన్నారు. సమాజంలో జాతీయంగా, అంతర్జాతీయంగా రోజురోజుకు జరుగుతున్న పరిస్థితుల్ని చైతన్యవంతంగా, శాస్త్రీయంగా అధ్యయనం చేస్తూ భౌతిక వాస్తవాలతో ముందుకెళ్లాల్సిన అవసరాన్ని మార్క్సిస్టు మహోపాధ్యాయులు బోధించిన విషయాన్ని గమనంలో ఉంచుకోవాలన్నారు. కార్యకర్తలు, నాయకులు అధ్యయనం పట్ల వహిస్తున్న అశ్రద్ధలు తప్పుడు పద్ధతులను తెలుసుకొని క్రమ పద్ధతిలో చదవడం, అర్థం చేసుకోవడం మార్క్సిజం మౌలిక అంశాలతో,




అవగాహనతో ముందుకెళ్లడం అలవర్చుకోవాలన్నారు.

ఈ స్టడీ సర్కిల్ లో స్టడీ సర్కిల్ నిర్వహణ కమిటీ సభ్యులు టి .ఝాన్సీ,కొల్లేటి నాగేశ్వరరావు, ఏ రామారావు పుసులూరి నాగేశ్వరరావు, మాస్ లైన్ డివిజన్ నాయకులు శోభ, ఆవుల మంగతాయి, కే శ్రీనివాస్, లక్ష్మణ్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల.అజాద్ , పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు యోగానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

**- ఫిర్యాదు చేసి పదిహేను రోజులు గడుస్తున్నా చర్యలెందుకు తీసుకోలేదు**
**: యెర్రా కామేష్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.07/ అక్షరం న్యూస్ :** ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ గత నెల 23వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ శ్రేణులు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి పాల్వంచ మండలంలోని తోగ్గూడెం, జగన్నాథపురం గ్రామాల్లో అనుమతులు లేకుండా ఎన్నికల కోడ్ ను అతిక్రమించి సమావేశాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని పేపర్ క్లిపింగ్స్, ఫోటోలతో సహా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి పదిహేను రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని అధికారులు తక్షణమే స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై, సిపిఐ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందెల సందీప్, తాటిపాముల హరిక్రిష్ణ, ధనుంజయ్, నన్ను తదితరులు పాల్గొన్నారు.



# అన్నప్రాసన వేడుక, ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమాలలో పాల్గొన్న... పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్):** ఈ సంవత్సరానికి ఉగాదికి ముందుఈ ఆదివారం చివరిది కావడం వలన ఉప్పలమ్మ తల్లి కొలుపులు భారీ ఎత్తున అన్ని గ్రామాలలో జరుపుకున్నారు. రాజకీయ నాయకులు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆహ్వానం అందిన ప్రతి చోటికి వెళ్లక తప్పదు. ఒకరి దగ్గరకు వెళ్లి మరొకరి దగ్గరకు వెళ్లకపోతే ఏమనుకుంటారో నని, అందులోనూ ఇప్పుడు ఎన్నికల వేడి కార్యక్రమం కాబట్టి తప్పక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం నాడు జరిగిన వివిధ శుభకార్యాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు.ఖమ్మం నగరం టేకులపల్లికి చెందిన పొదిల చిన్న పాపారావు - పార్వతి ల మనవరాలు, రాజు నవ్య కూతురు ప్రియాన్ని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారి పాపను అక్షింతలతో ఆశీర్వదించారు. మరియు కామేపల్లి మండలం పండితాపురం, బండిపాడు, లింగాల గ్రామాలలో జరిగిన ఉప్పలమ్మ కొలుపు కార్యక్రమాల్లో ప్రతి ఇంటిలో మల్లి బాబు యాదవ్ పాల్గొని విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు చిలకల వెంకట నరసయ్య, పొదిల సతీష్, పల్లెపాటి పుల్లారావు,,పెరుగు వెంకటరమణ, పొదల పెద్ద పాపారావు, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు, మేకల సాయి, బండి ఉపేందర్, భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీ నర్సు, బండి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సాధిద్దాం

- కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిన ఎంపిటీసి గణేష్
- తాజామాజీ సర్పంచి మంగమ్మతోపాటు మరో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక



**భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ ఏప్రిల్.07/ అక్షరం న్యూస్:** సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి ఎంపిటిసి మూడు గణేష్ ఆదివారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు. ఎంపిటిసి గణేష్‌తోపాటు కోమటిపల్లి గ్రామానికి చెందిన రాంచందర్, గణేష్ రామచంద్రు, ప్రశాంత్, రాంబాబు, రమేష్, రాజ, భూక్య రాజేష్ హరి, మోహన్, నగేష్, నరేష్, శంకర్ తదితరులు సిపిఐలో చేరినవారిలో ఉన్నారు. గ్రామంలో జరిగిన సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశం సందర్భంగా వీరు పార్టీలో చేరారు. వీరికి కూనంనేని పార్టీ కండువాను కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. సీతంపేట గ్రామంలో జరిగిన పార్టీ పంచాయతీ స్థాయి సమావేశం సందర్భంగా సీతంపేట తాజామాజీ సర్పంచ్ లావుడియా మంగమ్మ, గ్రామస్తులు గోపి, ప్రసాద్ చౌహాన్, రాజీవ్, హీరాలాల్ లక్ష్మి, మంగ్య, ఉపేందర్, శ్రీను, శ్రీదర్, మల్లాచారి, నరసింహా చారి, దండు సురేష్ బొద్దు కేశవరావు, నరిగద్దె నవీన్స్ గడ్డం రాములు తదితరులు సిపిఐలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకత్వ లక్షనాలు ఉన్న వ్యక్తులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం ద్వారా అదేవిదంగా వారి సమస్యలను పరిష్కరించాలని తద్వారా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో తనపై నమ్మకంతోనే ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి నమ్మకానికనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతానన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దను, కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎంపిటిసి భూక్య పద్మావతి, నాయకులు తాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 07(అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై జి.వి రామకృష్ణారావు కేక్ కట్ చేసిన అనంతరం శాలువాతో సన్మానించి కేకును తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ.....గ్రామ ప్రజలతో పాటు,మానకొండూర్ నియోజకవర్గంలోని యువనాయకులంతా వచ్చి జి.వి రామకృష్ణారావు జన్మదినాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్న సందర్భంగా తాను కూడా ఈ వేడుకలో పాల్గొనడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర కోసం మానకొండూర్ నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లవేళలా కృషిచేయాలని తెలియజేస్తూ జి.వి రామకృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఓ అభిమాని జి.వి.ఆర్ బొమ్మను, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నట్టుగా అక్షరాలను ఒంటినిండా పేయింట్ వేసుకుని వేడుకలో రామకృష్ణారావు పై తన అభిమానాన్ని చాటాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ , మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమ, స్థానిక జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్,మాజీ సర్పంచులు రొడ్డ పృథ్వీరాజ్, రామంచ గోపాల్ రెడ్డి, ఎనగందుల సుదర్శన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,ఎండి గౌస్ పాషా, పెంచాల కుమారస్వామి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం..

- ఆహారం సరిగా లేదనీ విద్యార్థిని చెప్పడంతో తల్లిదండ్రుల ముందే చితకబాదిన ప్రిన్సిపల్ నిర్మల.!
- భయాందోళనలో తల్లిదండ్రులు.!
- ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు.
- వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలి



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్) :** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కళాశాల ప్రిన్సిపల్ నిర్మల ఐదవ తరగతి చదువుతున్న ఎడ్ల యశస్విని అనే విద్యార్థిని తల్లిదండ్రుల ముందే చితకబాదిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామానికి చెందిన ఎడ్ల ఎల్లం కూతురు ఎడ్ల యశస్విని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది.పాఠశాలలో భోజనం సరిగా ఉండకపోవడంతో చర్మంపై దద్దుర్లు రావడంతో 15 రోజుల క్రితం చర్మ దవాఖానాలో చూపించి మళ్లీ తిరిగి వారం రోజుల క్రితం పాఠశాలలో చేర్పించారు. కూతురు యశస్విని చూద్దామని పాఠశాలలోకి వెళ్లి ఎలా ఉన్నావ్ అమ్మా అని అడగడంతో, ఆహారం సరిగా ఉండటం లేదు అన్నంలో పురుగులు కూడా వస్తున్నాయని చెప్పడంతో ఆగ్రహించిన ప్రిన్సిపల్ నిర్మల తల్లిదండ్రుల ముందే చితక బాధిందని తల్లిదండ్రులు ఆరోపించారు.మా కండ్ల ముందే మా పిల్లలను ఇలా చితకబాదుతుంటే మేము లేనప్పుడు మ పిల్లలపై ఆమె ప్రవర్తన ఎలా ఉందోనని పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు.ఇది ఒక ఉదాహరణ మాత్రమే. గురుకుల పాఠశాలలో 600 పైచిలుకు విద్యార్థులు విద్యను దూరప్రాంతాల నుండి వచ్చి అభ్యసిస్తున్నారు.దాదాపు అందరి పిల్లలపై ఈమె ఈ విధంగా ప్రవర్తిస్తుందని పిల్లలు చెప్పలేకపోతున్నారు తల్లిదండ్రులు లోలోపల కుమిలిపోతున్నారు.ఎవరైనా విద్యార్థులు లోపల జరిగే విషయాలు బయటకి తల్లిదండ్రులకు చెబితే వారిని టార్గెట్ చేసి వారిపై తీవ్రస్థాయిలో ప్రతాపం చూపిస్తుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.కళాశాల తామే సొంతంగా కళాశాల నిర్మించుకున్నట్టు పై అధికారుల మన్నలు పట్టనట్టు వ్యవహరిస్తుందని ఆరోపణలు కూడా ఉన్నాయి.గతంలో కూడా ప్రిన్సిపాల్ నిర్మలపై విద్యార్థుల తల్లిదండ్రులు పలు ఆరోపణలు చేయడంతో విలేకరులు కళాశాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలపై ప్రిన్సిపాల్ వద్ద వివరణ కోరుదామని వెళ్ళగా విలేకరులపై ప్రిన్సిపాల్ అసభ్య పదజాలంతో దూషించారనీ.వారి తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి.అయినప్పటికీ తమ తీరు మార్చుకోవడం లేదని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే వెంకట్రావు అమ్ముడుపోయాడు

- భద్రాద్రి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడు
- శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి
- ఎమ్మెల్సీ తాత మధు డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 7/ అక్షరం న్యూస్ :** ఎమ్మెల్యే వెంకట్రావు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయాడని భద్రాచలం నియోజకవర్గం ప్రజల నమ్మకాన్ని అవహేళన చేశాడని ఎమ్మెల్సీ తాత మధు మండిపడ్డారు స్థానిక రెడ్డి సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకట్రావు స్వలాభం కోసం వేలాదిమంది ప్రజల అభిమానులకు ద్రోహం చేశాడని అన్నారు సిగ్గు విడచి, లజ్జ విడచి తెల్లం వెంకట్రావు నీ డబ్బు ఆశ చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం కొనడటం జరిగింది శాసనసభ లో తెల్లం వెంకట్రావు సభ్యత్వం సుప్రీం కోర్టు తీర్పును పరిగణం లోకి తీసుకొని రద్దు చేయాలని తెల్లం వెంకట్రావు కి చీము నెత్తురు ఉంటే కాంగ్రెస్ లో చేరేవాడు కాదుడివిజన్ లో అన్ని మండల పార్టీల పదవుల మారుస్తాం డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు మాపై నమ్మకం ఉంచి తెల్లం నీ గెలిపించారు వేలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానఒతో భద్రాద్రి ప్రజల ఆశీస్సులతో టీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజక వర్గం గెలిపించి కుంది.ఏ ప్రజలు టీఆర్ఎస్ పార్టీ తరపున డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలిస్తే ఇక్కడ పట్టణ అభివృద్ధి జరుగుతుంది అని భావించి ఆయనను గెలిపించి అసెంబ్లీ కి పంపారు.భద్రాద్రి ప్రజల తీర్పును ఆదివారం:ఎమ్మెల్యే గా గెలిచి అవహేళన చేసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు మీటింగ్ అయినా 24 గంటల కాకముందే డాక్టర్ తెల్లం వెంకట్రావు నీ కొనుగోలు చేసిన నీచమైన సంస్కృతి కాంగ్రెస్ పార్టీ ది.భద్రాద్రి ప్రజలు నమ్మి టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాసన సభ్యులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం తన వ్యక్తి గత స్వలాభం కోసం వేలాది మంది ప్రజలు అభిమానుల ఆశలను అడియాశలు చేసిన డాక్టర్ తెల్లం వెంకట్రావు శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఎమ్మెల్యే అనే పదవి ఇచ్చిన టీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల పట్టణ ప్రజలే అని గుర్తు పెట్టుకోవాలి,రాబోయే రోజుల్లో నీవు పార్టీకి చేసిన ద్రోహాన్ని వెంటాడుతూనే ఉంటుంది తెల్లం వెంకట్రావు తో ఎవరైతే కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారో వారికి ఆర్ఎస్ పార్టీకి ఇకపై సంబంధం లేదు ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ తాండ్ర వెంకట రమణారావు .మానే రామకృష్ణ అన్నే సత్యనారాయణ మూర్తి .వాసు రాజు ఆకోజు సునీల్ .కోలా రాజు. విశ్వనాథ్. కాపుల సూరిబాబు . సీతామహాలక్ష్మి. నరసమ్మ సిల్వ కుమార్ .ప్రభు .దానియేలు ప్రదీప్ . గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి మసీదులో ఇఫ్తార్ విందు



జ్యోతి నగర్ ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లోని మసీదులో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. మాస్క్ కమిటీ అధ్యక్షుడు మహబూబ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఇఫ్తార్ విందులో రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు జనరల్ మేనేజర్ సహా ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ ఐఎన్టీయూసీ జాతీయ నాయకుడు బాబర్ సలీం పాషా గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారి కనుకయ్య. వేముల కృష్ణయ్య ఏ రాజేశ్వర్ రాజేశం తదితరులు పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఎక్స్క్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.

## శ్రీరామ్ నగర్ "ఏ" బ్లాక్ లో ప్రమాణ స్వీకారాల వెల్లువ

- కె.శివకుమార్ తో ప్రమాణ స్వీకారం చేయించిన షేక్ చాంద్ పాషా





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 7 అక్షరం ప్రతినిధి:** కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ శ్రీరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను మాజీ అధ్యక్షులు , ప్రస్తుత గౌరవ అధ్యక్షులు చాంద్ పాషా అధ్వర్యంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు గా కె. శివకుమార్, ఉపాధ్యక్షులుగా విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు , కోశాధికారి చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అధ్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నారాయణమ్మ, వసంత. మనోజ్, గురుమూర్తి, మహేందర్ సింగ్, ధనుంజయ, పుల్లయ్య, భాస్కర్ రావు, రాజ గోపాల్, పి, పుల్లయ్య, సలహా దారులుగా ఆకుల సోమయ్య, కే.ఏ పాత్రుడు, షేక్ కాసిన్నిపిరా, పగిడి వెంకటేశ్వర్లు, సాంబ శివరావు, బంగారెడ్డి లని కాలనీ వాసులు ఎన్నుకుని శనివారము సాయంత్రం రోజున శ్రీ రామ్ నగర్ కాలనీ లో వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవి ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శ్రీనివాసరాజు, వెంకటేశ్వర్లు సిహెచ్. వెంకట్ రెడ్డి, యువ నాయకులు రఫీ ల తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి





**మహబూబాబాద్ జిల్లా/గంగారం/మార్చి 18 (అక్షరం న్యూస్):** గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో నేతకానీ కాలనీ చెందిన జనగాం నారాయణ వయస్సు 55 అనారోగ్యం తో సోమవారం ఉదయం 10 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ఏ(పిల్ 7 (అక్షరం న్యూస్) :** గంగారం మండల కేంద్రము లో శ్రీ శ్రీ గంగమ్మ దేవత ప్రధాన పూజారి సిద్దబోయిన ముత్తయ్య వయస్సు 70 చెందిన అనారోగ్యం తో ఆదివారం ఉదయం 7 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 7(అక్షరం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఆదివారం మండలంలోని ముల్కనూర్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా మాట్ల వెంకటస్వామి, వైస్ చైర్మన్ గా ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా గజ్జల రమేష్, కార్యదర్శులుగా అంబాల చక్రపాణి, కొమ్ముల నగేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని, మహనీయుల జయంతి ఉత్సవాలను, కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, తాళ్లపల్లి సదానందం, కండె సుధాకర్, డ్యాగల సారయ్య, మాడుగుల సంపత్, గడిపె అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 7 :** ఆర్థిక ఇబ్బందులు, బార్య, భర్తల మద్య తగాదాతో ఓ యువకుడు మనస్తాపంతో పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఫతేషాపూర%శీ%లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బండ వీరయ్య- వీరమ్మ దంపతుల చిన్న కుమారుడు ఉమేష్ (32) ఏడాది క్రితం జనగామకు చెందిన చైతన్యతో వివాహం జరిగింది. ఉమేష్ వ్యవసాయ పనులు చూసుకోవడంతో పాటు జనగామలో ఓ వైద్యురాలి వద్ద డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అన్యోన్యంగా ఉన్న దంపతుల మద్య కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నవి. ఈ నేపథ్యంలో చైతన్య భర్తతో తగాద పడి పుట్టింటికి వెళ్లింది. శనివారం చైతన్యను తీసుకవస్తానని తండ్రితో చెప్పి ఇంటినుంచి వెళ్లాడు. సాయంత్రం పోన్ చేసి అత్తగారింటి వద్ద గొడవ. జరిగిందని తండ్రికి వివరించి పోన్ కట్ చేశాడు. రాత్రి వరకు వేచి చూసినాకుమారుడు ఇంటికి రాలేదు, ఆదివారం ఉదయానే వీరయ్య వ్యవసాయ వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా అక్కడ కుమారుని ద్విచక్ర వాహనం కనిపించడంతో చుట్టుపక్కల వెతకా డు, సమీపంలో ఓ చెట్టు కింద పడుకున్న కొడుకును గుర్తించి వెళ్లగా అప్పటికే మృతి చెంది, వికాట జీవిగా పడి ఉన్నాడు, బోరు న విలపిస్తూ చుట్టుపక్కల ఉన్న రైతులకు సమాచారం తెలుపగా పోలీసులకు సమాచారం అందించారు, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్ల దూదిమెట్ల నరేష్ తెలిపారు

## ఘనంగా ట్రాన్స్కో ఎస్ఈ సుదర్శన్ జన్మదిన వేడుకలు

- జెండా చౌరస్తా వద్ద అన్నదానం కార్యక్రమం



**పెద్దపల్లి టౌన్ న్ ఏప్రిల్ 7 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా ట్రాన్స్కో ఎస్ఈ గా పనిచేస్తున్న బొంకూరు సుదర్శన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఆ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ ఈ సుదర్శన్ జన్మదిన సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ మైనార్టీ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు జెండా చౌరస్తా వద్ద అన్నదానం నిర్వహించారు అనంతరం ఎస్సీ సుదర్శన్ ని పూలమాల శాలువాతో సత్కరించారు.

## రంజాన్ పర్వదినం సందర్బంగా ఇఫ్తార్ విందులో కొప్పుల, దాసరి



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్ లో గౌరవ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథి గా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా -మోబిన్ ,మొల్సాబ్ మహమ్మద్ యుసుఫ్ జానీ,ఇమ్రాన్,పట్టణాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,బెక్కం ప్రశాంత్, రరేవెల్లి స్వామి,ఖదీర్ ఖాన్, అశ్రఫ్, జావెద్, ఫహీం, తబ్రేజ్,%ణతీ% అజీజ్,బండారి శ్రీనివాస్, వార్త శ్రీధర్, సలెంద్ర రాములు, కుంభం సంతోష్, బండి సతీష్,మనోజ్ గౌడ్ ,ముస్లిం సోదర - సోదరీమణులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొత్కపల్లి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లిగ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ దేవి బోనాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం లో ఎల్లమ్మ తల్లికి గౌడ కులస్తులు ఇంటింటికి బోనాలతో అమ్మవారికి ఊరేగింపుగా డబ్బు సప్పులు శివసత్తులు పూనకాలతో వైభవంగా ఊరేగింపు చేసి ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు . మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం ఎంతో కనుల పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆ తల్లి ప్రతి గీత కార్మికుని కంటికి రెప్పలా చూసుకోవాలని మనసారా మొక్కుకుంటూ ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా బోనాలు నిర్వహించడం జరుగుతుందని ఆ తల్లికి అభిషేకాలు అర్చనలు చేసి మా గౌడ కులస్తులను అదేవిధంగా సంపన్నవరణాలను చల్లంగా చూసి అన్ని విధాల ఎలాంటి అష్ట కష్టాలు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకునే విధంగా చూడాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ కులస్తుల సిరిసేటి శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి రెడ్డి స్వరూప శ్రీనివాస్ మాచర్ల సాయిలు గౌడ్ నల్ల గొని వెంకటేష్ గౌడ్ సిరిసేటి వీరా స్వామి గౌడ్ మాచర్ల రామెస్ గౌడ్ తో. రెడ్డి ఐలయ్య గౌడ్ పాటు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బలరాం నాయక్



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం నారాయణ పురం గ్రామపంచాయతి ఎంపిటీసి ధారావత్ రవి నాయక్ సోదరుడి వివాహానికి మాజీ కేంద్ర మంత్రి,మానుకోట పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆదివారం నాడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రమేష్ భవ్య నూతన వధవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంట సంజీవ్ రెడ్డి,యాదవ్ రెడ్డి,హెచ్ వెంకటేశ్వర్లు,సీతారాం రెడ్డి,గండి శ్రీనివాస్,సారంగా రెడ్డి,వీరన్న,మంగిలాల్,ప్రతాప చారి,శంకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తరాబీ మౌలి సాబ్, ముజీద్ మౌలి సాబ్‌లకు ఘనసన్మానం..



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్):** ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ పర్వదినం నేపథ్యంలో శనివారం రాత్రి తల్లాడ పట్టణంలో ముస్లిం సోదరులు పవిత్రదినం (జాగర) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సదర్ షేక్. మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తరాబి మౌలి సాబ్, ముజిద్ మౌలిసాబ్ లకు ఘన సన్మానం నిర్వహించారు. తొలుత ముస్లిం సోదరులందరూ ఐక్యతగా ఉండి జాగారం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరాబీలు ప్రత్యేక పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిజాం, యాకూబ్, లాల్మియా, బడేమియా, కాజా, మున్నా, నాగుల్ మీరా, పాషా, అజిత్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, ముస్లిం మత పెద్దలు అక్బర్, జానీ, సలీం, మున్నా, అన్వర్ నాగుల్ మీరా, బాజీ, సైదా, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు నియోజకర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్) నేలకొండపల్లి / ఖమ్మం రూరల్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గువ్వలగూడెం గ్రామంలో వి. అప్పారావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడులో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఎదులాపురం గ్రామంలోని మోసే బెతస్థ స్వస్థత మహాసభలకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







# ఆసుపత్రిలో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు





**- ఖమ్మంలో మయూరి ఆసుపత్రిని సీజ్ చేసిన డిఎంహెచ్ఓ మాలతి..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్):** ఖమ్మం పట్టణంలో గల మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి సైదులు కలసి తమ సిబ్బంది తో ఆకస్మికంగా తనిఖీలు చేసి ఆలోపతిక చట్ట నిబంధనలు పాటించకుండా, ఆపరేషన్ థియేటర్ నందు ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం, అన్ని స్పెషలటీస్ కు వక్కటే ఆపరేషన్ తీయేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం స్టీరిల్జ్యేషన్ బయట ఉండటం, వ్యాధులు శోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా వ్రాయకపోవట, ఎం టీ పి పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుందడం, ఈ ఎస్ ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషలిటీ సర్వీస్ ల బోర్డు డిస్ప్లే ఉంచకపోవడం లాంటి ని గుర్తించి ఆసుపత్రి నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్నట్లు గుర్తించి, ఆపరేషన్ థియేటర్ ను సీస్ చేసి, పై విషయం లకు వివరణ ఇవ్వమని షో కాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లోపతి క్ చట్టం నిబంధన లు పాటించక ఆసుపత్రి ని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, ఉపేందర్, నజీర్ లు పాల్గొన్నారు.

# అటవీ జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డ ఆరుగురు వేటగాళ్లు ...





**- వేటగాళ్ల నుండి బలమైన మారణ ఆయుధాలు స్వాధీనం..**
**- గన్ను, కత్తి, గొడ్డలి, బుల్లెట్, కారుతో పాటు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం..**
**- కేసు నమోదు చేసి కోర్టుకు తరలింపు ...**
**- తల్లాడలో విలేకరుల సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్):** అటవీ జంతువులను వేటాడుతుండగా కొంతమంది వేటగాళ్ళను కాపు కాసి పట్టుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడలో డీఎఫ్ వో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తల్లాడ రేంజర్ పరిధిలోని చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు బీటు పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి కొంతమంది వేటగాళ్లు జంతువులను వేటాడుతుండగా పట్టుబడ్డారని వివరించారు. ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు బెండలపాడు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వచ్చారనే సమాచారంతో జిల్లా, తల్లాడ రేంజ్ పరిధిలో అధికారులు ఆ వేటగాళ్ళ కోసం దాడులు



నిర్వహించారు. ఈ దాడుల్లో ఆంధ్రకు చెందిన హైదరాబాద్ లో ఉంటున్న నలుగురు వేటగాళ్లతోపాటు మరో ఇద్దరు స్థానికులను అరెస్టు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పుష్పాల సుగ్రీవు, వెంకట శ్రీకాంత్, బొడ్డన నారాయణరావు, తినురం విజయ్ నాగరాజు తో పాటు స్థానికులు డేరంగుల మిధున్ కుమార్, బొర్రా సురేష్ లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి గన్ను, కత్తి, మల్టిపుల్ గొడ్డలి, బుల్లెట్, కారు, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ అటవీ ప్రాంతంలో జింకలు, చిరుత పులి తదితర అటవీ జంతువులు ఉంటాయని, వాటిని వేటాడేందుకు వచ్చినట్లు తెలిపారు. వీరికి మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. వేటగాళ్లు వస్తున్నారనే సమాచారంతో శని, ఆదివారాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ చేయటం జరుగుతుందని తెలిపారు. లోకల్ గా ఉండే వారు కాకుండా హైదరాబాదు నుండి వేటగాళ్లు వస్తున్నారని వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అటవీ జంతువులను వేటాడితే కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఈ అటవీ ప్రాంతంలో నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, ఎవరూ కూడా వన్యప్రాణులను వేటాడవద్దని సూచించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి రేంజర్ లావణ్య, డిఆర్ఓ కెవి రామారావు, తల్లాడ రేంజ్ పరిధిలోని అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# క్వారీ లారీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు..



**- రోడ్డుపై బైఠాయించి నిరసన**
**- పోలీసులకు, కాలనీవాసులకు మధ్య వాగ్వాదం**
**- రంగయ్యపల్లి కాశ కాలనీలో ఘటన**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 7(అక్షరం న్యూస్):** క్వారీ లారీల రాకపోకలతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన మండలంలోని రంగయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కాశ కాలనీలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం సైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామ శివారులో గత కొన్ని సంవత్సరాలుగా క్వారీ పనులు జరుగుతున్నాయి. ఈ క్వారీకి చెందిన లారీలు గ్రానైట్ రాళ్లతో మండలంలోని రంగయ్యపల్లి కాశ కాలనీ నుండి వంగర మీదుగా వెళుతుంటాయి. కాగా క్వారీ నుండి కాలనీ మీదుగా వెళ్లే లారీలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆదివారం లారీలను అడ్డుకొని రోడ్డుపై బైఠాయించారు. నిత్యం సంచరించే లారీలతో దుమ్ము, ధూళి రావడంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆరోపించారు. తమ కాలనీ లోని ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అతివేగంతో వెళ్లే క్వారీ లారీలతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తమ కాలనీ నుండి లారీలను వెళ్లనిచ్చేది లేదని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న వంగర పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి కాలనీవాసులతో మాట్లాడారు. దీంతో కాలనీ వాసులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరికి వంగర ఎస్సై వెంకటేశ్వర్లు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పడంతో గొడవ సద్దుమనింది.